





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 309 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 15 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :309 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 15 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## ఫైబర్ నెట్‌లో వైసీపీ కార్యకర్తల్ని నియమించి దోచుకున్నారు

- ఏపీ ఫైబర్ నెట్ పై సీఎం చంద్రబాబు సమీక్ష
- సంస్థను మళ్లీ గాడినపెడదాం అంటూ అధికారులకు దిశానిర్దేశం
- కొత్త విధానాలు అమలు చేసి కనెక్షన్లు పెంచుకోవాలని సూచన
- భారత్ నెట్ కార్యక్రమంతో ఫైబర్ నెట్ అనుసంధానానికి ఆమోదం



పెన్ పవర్ డెస్క్:గతంలో 2014-19 మధ్య ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని... దీన్ని తిరిగి గాడిలో పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో అన్నారు. సంస్థ ముందున్న సవాళ్లు, ఆర్థిక సమస్యలు, ఫైబర్ నెట్‌ను పూర్తి స్థాయిలో గాడిన పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కొత్త పాలసీ నిర్ణయాలపై సోమవారం నాడు సచివాలయంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రజలకు, విద్యార్థులకు, ప్రభుత్వ విభాగాలకు ఉపయోగపడాల్సిన వ్యవస్థను గత ప్రభుత్వం రాజకీయ అవసరాల కోసం వాడుకుందని... దీంతో ఫైబర్ నెట్ ప్రాజెక్టు లక్ష్యం దెబ్బతిందని సీఎం అన్నారు. 2019లో 8.70 లక్షల కనెన్షన్‌లు ఉండగా... వైసీపీ ప్రభుత్వంలో వాటి సంఖ్య 4.50 లక్షలకు పడిపోవడమే ఇందుకు నిదర్శనం అని గుర్తు చేశారు.

**దొడ్డిదారిన వైసీపీ కార్యకర్తలకు కొలువులు**

"నాడు కేవలం 130 మంది ఉద్యోగులతో సంస్థను అద్భుతంగా నడిపాం... 8 లక్షలకు పైగా కనెక్షన్లు ఇచ్చాం...కానీ వైసీపీ ప్రభుత్వం తన పార్టీ కార్యకర్తలకు ఉద్యోగుల కోసం సంస్థలో లేని పోస్టులు సృష్టించింది. 130 మంది ఉద్యోగులను 1,350కి పెంచి దోచుకుంది. ప్రభుత్వ వ్యవస్థల్లో వందల, వేల మందిని నియమించి... పార్టీ కోసం పని చేయించుకునే కొత్త తరహా అవినీతికి గత ప్రభుత్వం పాల్పడింది. ఫైబర్ నెట్‌లో సొంత వాళ్లను నియమించి పార్టీ కోసం పని చేయించుకున్నారు. దీనికి కారణమైన వారిని గుర్తించాలి. నాటి నియామకాలపై విచారణ జరిపి... అన్ని వివరాలు వెలుగులోకి తీసుకురావాలి. ఇదే సమయంలో నాటి తప్పులను సరిదిద్ది భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి" అని సీఎం అన్నారు. ప్రస్తుతం 4,53,525 వరకు ఉన్న కనెక్షన్లను... తిరిగి 8 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని సూచించారు.

**10 ఏళ్లలో కేంద్రం నుంచి రూ.1,900 కోట్లు**

భారత్ నెట్ (Amended BharatNet Programme-ABP)తో ఏపీ ఫైబర్ నెట్‌ను

వివరాలు 2లో..

## నేటి నుంచి చంద్రబాబు ఢిల్లీ పర్యటన...

- రెండ్రోజుల పాటు ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
- హస్తినలో కేంద్రమంత్రులతో చంద్రబాబు కీలక సమావేశాలు
- పలు కార్యక్రమాలతో చంద్రబాబు ఫుల్ బిజీ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. దేశ రాజధానిలో ఆయన రెండు రోజుల (జులై 15, 16) పాటు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక సమావేశాల్లో పాల్గొని, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు.


**పర్యటన వివరాలు...**

జులై 15 (మంగళవారం) ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి 11:45 గంటలకు

వివరాలు 2లో..

## ఇండోనేషియాలో భారీ భూకంపం

- తులాల్ నగరానికి 117 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం
- రిక్టర్ స్కేలుపై 6.9 తీవ్రతతో భూకంపం
- సునామీ వచ్చే అవకాశాలు లేవని వాతావరణ కేంద్రం వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఇండోనేసియాలో భారీ భూకంపం సంభవిం చింది. తులాల్ నగరానికి 177 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం రిక్టర్ స్కేలుపై

వివరాలు 2లో..

## తిరుపతి రైల్వే స్టేషన్ లో భారీ అగ్నిప్రమాదం... రాయలసీమ, షిరిడి ఎక్స్ ప్రెస్ రైళ్లలో మంటలు!

- లూప్ లైన్ లో ఉన్న రైళ్లలో ఒక్కసారిగా మంటలు
- రెండు బోగీలు దగ్ధం
- భయాందోళనలకు గురైన ప్రయాణికులు




పెన్ పవర్ డెస్క్:తిరుపతి రైల్వేస్టేషన్‌లో సోమ వారం నాడు భారీ అగ్నిప్రమాదం సంభవించింది. లూప్‌లైన్‌లో ఆగివున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్, షిరిడీ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు

వివరాలు 2లో..

## గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు... రాష్ట్రపతి భవన్ ప్రకటన

- రెండు రాష్ట్రాలకు గవర్నర్ల నియామకం
- ఓ కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్ నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



పెన్ పవర్ డెస్క్:టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఇవాళ రెండు రాష్ట్రాలకు గవర్నర్ లను, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్‌ను నియమించారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు, హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాలను

వివరాలు 2లో..

## విద్వేష ప్రసంగాలపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు.. కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలకు కీలక ఆదేశాలు

- ఇలాంటి ప్రసంగాలను కట్టడి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్న ధర్మాసనం
- కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు
- వాక్ స్వాతంత్ర్యం విలువలు ప్రజలు తెలుసుకోవాలన్న సుప్రీంకోర్టు



పెన్ పవర్ డెస్క్:విద్వేషపూరిత ప్రసంగాల కేసులపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఇటువంటి ప్రసంగాలను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. అదే సమయంలో భావప్రకటనా స్వేచ్ఛను ఉల్లంఘించకూడదని స్పష్టం చేసింది. వాక్ స్వాతంత్ర్యపు విలువలను పౌరులు తెలుసుకొని, విద్వేషపూరిత ప్రసంగాల పట్ల సంయమనం పాటించాలని

వివరాలు 2లో..

## ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు
- పోర్టల్‌ను రూపొందించిన ఏపీ డ్రోన్ కార్పోరేషన్
- రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ డ్రోన్ మార్ట్ సేవలు



పెన్ పవర్ డెస్క్:టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం.. డ్రోన్ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకు సంబంధించి ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ను సోమవారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. డ్రోన్ మార్ట్ ద్వారా వ్యవసాయం సహా వివిధ రంగాల్లో డ్రోన్ల ద్వారా సేవలు పొందేందుకు పోర్టల్‌ను ఏపీ డ్రోన్ కార్పోరేషన్ రూపొందించింది. ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ద్వారా వ్యవసాయం, ఇన్ఫ్రా, విపత్తు నిర్వహణ వంటి అంశాల్లో ఈ పోర్టల్ ద్వారా సేవలు పొందవచ్చు.

ఇటీవల కాలంలో తులు తమ పొలాల్లో మందులు పిచికారీ చేయాలంటే డ్రోన్లు వినియోగిస్తున్నారు. డ్రోన్ల ద్వారా పంటల పర్యవేక్షణ కూడా చేపట్టవచ్చు.

వివరాలు 2లో..

## ర్యాంకర్లను సన్మానించిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

- జాతీయ స్థాయిలో తెలుగు విద్యార్థుల సత్తా
- ఉండవల్లి నివాసంలో విద్యార్థులను కలిసిన మంత్రి నారా లోకేశ్
- రాష్ట్రానికి గర్వకారణంలా నిలిచారని అభినందనలు



పెన్ పవర్ డెస్క్:నీట్ యూజీ, జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో అద్భుత ర్యాంకులు సాధించిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. రాజమండ్రికి చెందిన డి.కార్తీక్ రామ్ నీట్ యూజీ పరీక్షలో ఓపెన్ కేటగిరీలో జాతీయ స్థాయిలో 19వ ర్యాంక్, ఏపీ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా, జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో పాలకొల్లుకు చెందిన కోటిపల్లి యశ్వంత్ సాత్విక్ 113వ ర్యాంక్, రాజమండ్రికి చెందిన కంచుమర్తి ప్రణీత్ 311వ ర్యాంక్ సాధించారు.ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆధ్వర్యంలో ఉండవల్లిలోని తన నివాసంలో ఈ విద్యార్థులను కలిసిన మంత్రి నారా లోకేశ్, వారి ప్రతిభకు ముగ్ధులైనట్లు తెలిపారు. "తమ కృషి, పట్టుదలతో

వివరాలు 2లో..

## పేర్ని నానీ నీకంత కొవ్వు పట్టిందా? వంశీ ఇలా మాట్లాడే ఊచలు లెక్కబెట్టి వచ్చాడు



పెన్ పవర్ డెస్క్:పేర్ని నాని వ్యాఖ్యలు వెనుక కుట్ర దాగి ఉందని, టీడీపీని రెచగొట్టి కొడాలి నాని, వల్లభనేని వంశీలను అరెస్ట్ చేయిస్తే తన కొడుకుకి కృష్ణా జిల్లా సామ్రాజ్యాన్ని అప్పగించాలని పేర్ని నాని పన్నిన పన్నాగమే ఇందంతా అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దుయ్యబట్టారు. సోమవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన వైసీపీ విలువలు లేని రాజకీయాలు చేస్తుందని, పేర్ని నాని వాడిన భాష సరైనది కాదు అని వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."కూటమి ప్రభుత్వం

వివరాలు 2లో..

- గత కొన్నిరోజులుగా తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్న పేర్ని నాని
- మంగళగిరిలో సోమిరెడ్డి ప్రెస్ మీట్
- ఫైలుపై సంతకం పెట్టాలంటే నాని చెయ్యి వణుకుతుందని వెల్లడి
- నువ్వా చంద్రబాబు వయసు గురించి మాట్లాడేదంటూ ఫైర్
- లోకేశ్ ను ఒరే తురే అంటావా అంటూ ఆగ్రహం
- రప్పా రప్పా అంటూ సినిమా తీసుకోవాలని వ్యంగ్యం

## భారత్, చైనా సంబంధాలు ప్రపంచానికి మేలు చేస్తాయి

- అందుకు చైనాకు కృతజ్ఞతలు
- భారత్-చైనా సంబంధాలపై జైశంకర్ కీలక వ్యాఖ్యలు
- మోదీ, జిన్ పింగ్ భేటీ తర్వాత సంబంధాలు పుంజుకున్నాయన్న జైశంకర్
- విభేదాలు వివాదాలుగా మారకూడదన్న జైశంకర్



పెన్ పవర్ డెస్క్:భారత్-చైనా సంబంధాలపై విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 అక్టోబర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో సమావేశమైన తర్వాత నుంచి ఇరుదేశాల మధ్య సంబంధాలు పుంజుకుంటున్నాయని అన్నారు. విభేదాలు ఎప్పుడూ వివాదాలుగా మారకూడదని, అలాగే పోటీ.. సంఘర్షణగా మారకూడదని ఆయన అన్నారు.చైనా పర్యటనలో ఉన్న జైశంకర్ ఆ దేశ విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టియాంజిన్ వేదికగా మంగళవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జగన్ జిల్లాల పర్యటనలతో ఇంత మార్పు వచ్చిందా? వైసీపీలో హాట్ టాపిక్

వైసీపీ నేతలు దూకుడు పెంచారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం పూర్తియని తర్వాత గేర్ మార్చినట్లు కనపడుతుంది. ఎఫెన్స్ గా వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. అందుకే నేతలు మాటకు మాట అంటూ సవాళ్లకు ప్రతి సవాళ్లు విసురుతున్నారు. రప్పా రప్పా డైలాగును కాకుండా అనుకున్నది చేసేయాలంటూ క్యాడర్ కు చెప్పే పరిస్థితికి వచ్చారు. గతంలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే నేతలు యాక్టివ్ గా ఉండేవారు. పేర్ని నాని, అంబటి రాంబాబు, రోజా, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు వంటి నేతలు కొంత యాక్టివ్ గా కనిపించినప్పటికీ మిగిలిన నేతలు మాత్రం పెద్దగా పట్టించుకోకుండా తమ వ్యాపారాలకు మాత్రమే పరిమితమయ్యారు.

**మొన్నటి వరకూ విమర్శలకు...**

జిల్లా అధ్యక్షులుతో పాటు రాష్ట్ర స్థాయి నేతలు, గతంలో మంత్రులుగా పనిచేసిన వారు కూడా అధికార పార్టీ ఇచ్చే విమర్శలకు పెద్దగా స్పందించడం లేదు. కేవలం కొందరు మాత్రమే రెస్పాండ్ అవుతున్నారు. జగన్ పొదిలి పర్యటనలో కానీ, రెంటపాళ్ల పర్యటన సమయంలో జరిగిన ఘటనలపై కూడా నేతలు రెస్పాండ్ పెద్దగా కాలేదు. అయితే ఇటీవల కాలంలో మాత్రం నేతలు ఇక బయటకు వచ్చారు. ఇన్నాళ్లు కేసులకు, అరెస్ట్ లకు, జైళ్లకు భయపడిన నేతలు ఇకపై భయపడబోమంటున్నారు. ఎన్నికేసులు పెట్టుకుంటారో పెట్టుకోవాలంటూ సవాళ్లు విసురుతున్నారు. ఎందుకంటే ఇక తాము భయపడితే రానున్న ఎన్నికల్లో క్యాడర్ నిలబడదన్న నిర్ణయానికి వచ్చినట్లు కనపడుతుంది.

**టిక్కెట్ తో పాటు...**

వచ్చే ఎన్నికల్లో తమకు టిక్కెట్ దక్కడం ఎంత అవసరమో.. అదే సమయంలో క్యాడర్ కూడా ధైర్యంగా రోడ్డు మీదకు వచ్చి పనిచేయాల్సి ఉంటుంది. నాయకులుగా ఉంటూ తామే వెనకడుగు వేస్తే ఇక కార్యకర్తలు ఎందుకు బయటకు వస్తారన్న భావన పెరిగిపోయింది. మరొక వైపు జిల్లాల పర్యటనకు వస్తుండటం కూడా నేతల్లో మార్పునకు కారణమయింది. జగన్ జిల్లాల పర్యటన విజయవంతం కావాలంటే కార్యకర్తల సహకారం అవసరం. వారు ఏమాత్రం భయపడినా, రాకపోయినా టూర్ ఫ్లాప్ అవుతుంది. ఆ ప్రభావం తమపై పడుతుందన్న ఆందోళన నేతల్లో వ్యక్తమవుతున్నట్లే ఉంది. పొదిలి, సత్తెనపల్లి, చిత్తూరు పర్యటనలు విజయవంతం కావడంతో అంతకు మించి తమ జిల్లాల్లో సక్సెస్ కావాలంటే తాము కూడా ఇక వీధుల్లోకి రావాల్సిందేనని నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది.

**బయట ఉన్నవారు కూడా...**

అందులోభాగంగానే మొన్నటి వరకూ విదేశాల్లో ఉన్నవారు సయితం ఇప్పుడు సొంత నియోజకవర్గాలకు వచ్చి క్యాడర్ కు అందుబాటులో ఉంటున్నారు. దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి విదేశాల్లో ఏడాదిగా ఉంటూ ఈ మధ్య నియోజకవర్గానికి వచ్చారు. అలాగే తూర్పు గోదావరి జిల్లాలో సయితం జక్కంపూడి బ్రదర్స్ కూడా నియోజకవర్గంలో పర్యటిస్తూ తమ ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో అనేక మంది నేతలు బయటకు రావడం వైసీపీకి కొంత సానుకూలత వాతావరణం ఏర్పడింది. జగన్ జిల్లా పర్యటనకు ఎప్పుడు వచ్చినా పూర్తి స్థాయి సక్సెస్ చేయడమే కాకుండా తమ స్థానాలను పదిలం చేసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు కనపడుతుంది.

## ఇండోనేషియాలో భారీ భూకంపం

- **మొదటి పేజీ తరువాయి**

6.9 తీవ్రతగా నమోదైంది. అయితే సునామీ వచ్చే అవకాశాలు లేవని వాతావరణ కేంద్రం వెల్లడించింది. పశ్చిమ ఇండోనేషియాలో ఈ మధ్యాహ్నం 12:49 గంటలకు ప్రకంపనలు వచ్చాయి. ఈ భూకంపం కారణంగా అనేక ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు వారు వెల్లడించారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందాలు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించాయి. ఇండోనేసియాను నిత్యం భూకంపాలు, సునామీలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు వెంటాడుతుంటాయి. 2004లో 9.1 తీవ్రతతో ఏర్పడిన భూకంపం కారణంగా ఒక్క ఇండోనేషియాలోనే 2.3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రాంతం 'రింగ్ ఆఫ్ ఫైర్'గా పిలిచే అగ్నిపర్వతాల జోన్‌లో ఉంది.

## తిరుపతి రైల్వే స్టేషన్ లో భారీ అగ్నిప్రమాదం...

- **మొదటి పేజీ తరువాయి**

బోగీలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. ఈ అగ్నిప్రమాదంతో తిరుపతి రైల్వే స్టేషన్ లో ఉన్న ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. రైల్వే అధికారులు ప్రమాద కారణాలను గుర్తించేందుకు దర్యాప్తు ప్రారంభించినట్టు తెలుస్తోంది.

# ఫైబర్ నెట్‌లో వైసీపీ కార్యకర్తల్ని నియమించి దోచుకున్నారు

- **మొదటి పేజీ తరువాయి**

అనుసం ధానించేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. ఈ ప్రోగ్రాంలో భాగంగా ఏపీ ఫైబర్ నెట్‌కు 2025 నుండి 2035 వరకు రూ.1,900 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. చిత్తూరు, విశాఖపట్నం జిల్లాల్లోని 1,692 గ్రామ పంచాయతీల ఫైబర్ నెట్‌వర్క్‌ను లీనియర్ నుంచి రింగ్ ఆర్కిటెక్చర్‌కు మార్చేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. 480 కొత్త గ్రామ పంచాయతీలకు రింగ్ ఆర్కిటెక్చర్‌తో కనెక్టివిటీ కల్పిస్తారు. ఇందుకోసం మొత్తం రూ.430 కోట్లు కేంద్రం ఇస్తుంది. ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఒక ప్రత్యేక వాహక సంస్థ (SPV) ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

**కనెక్షన్లు పెంచడంపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్ర స్థాయి పెట్టుబడి వ్యయం, నిర్వహణ వ్యయం పైనా సమీక్షలో ముఖ్యమంత్రి చర్చించారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో కనెక్షన్ల తగ్గుదలకు గల కారణాలను విశ్లేషించారు. 2014%-%19లో రూ.149కి ట్రిపుల్ ప్లే (ఫోన్ ం %ఖూఎ% ం ఇంటర్నెట్) ద్వారా 150 ఛానెళ్లతో సేవలు అందించగా, 2019%-%24లో నెల వారీ చార్జీలను రూ.350కి పెంచడంతో పాటు నాణ్యత లేని ప్రసారాలు అందించడం వల్ల కనెక్షన్లు తగ్గినట్టు అధికారులు తెలిపారు. ఫైబర్ నెట్‌కు సెట్ టాప్ బాక్స్ సరఫరాదారుల ఎంపికను తక్షణమే పూర్తి చేయాలని, కొత్త బాక్స్‌లను తీసుకున్న స్థానిక కేబుల్ ఆపరేటర్ తో ఆదాయానికి సంబంధించిన విధానాన్ని పునః సమీక్షించాలని సూచించారు. దూర ప్రాంతాల్లో సెట్ టాప్ బాక్స్ సరఫరా కోసం ప్రైవేట్ సంస్థలను కూడా భాగస్వాములుగా తీసుకోవాలని అన్నారు.

**12,946 పంచాయతీలకు ఫైబర్ నెట్**

గ్రామ పంచాయతీలను నెట్ అనుసంధానంలో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఇప్పటివరకు 12,946 గ్రామ పంచాయతీలకు ఫైబర్ నెట్ సౌకర్యం కల్పించడం జరిగింది. 104 ప్రభుత్వ సంస్థలు-కార్యాలయాలకు ఫైబర్ నెట్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రస్తుతం 5 ప్యాకేజీల రూపంలో గృహాలకు ఫైబర్ నెట్ కనెక్షన్లు అందిస్తున్నారు.

21,000 కంటే ఎక్కువ సంస్థలు హై-స్పీడ్ బ్రాడ్ బ్యాండ్‌ను పొందుతున్నాయి. 175 టెలికాం టవర్స్ తో లింక్ చేశారు. దీనిని మరింత అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 442 ఉద్యోగులు, అధికారులు ప్రస్తుతం సంస్థలో పనిచేస్తున్నారు.

**ఫైబర్ నెట్ విస్తరణలో దేశంలోనే టాప్**

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 78,355 కి.మీ. మేర ఫైబర్ నెట్ విస్తరించగా, మొత్తం 2 లక్షల కి.మీ. మేర ఫైబర్ నెట్ లైన్ వేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఫైబర్ నెట్ విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా ముందుంది. ఆంధ్రప్రదేశ్ తర్వాత స్థానంలో మహారాష్ట్ర 50,481 కి.మీ., తమిళనాడు 49,616 కి.మీ., గుజరాత్ 35,246 కి.మీ., తెలంగాణ 29,143 కి.మీ. మేర ఫైబర్ నెట్ కలిగి ఉన్నాయి.

# నేటి నుంచి చంద్రబాబు ఢిల్లీ పర్యటన...

- **మొదటి పేజీ తరువాయి**

ఢిల్లీ చేరుకుంటారు.

మధ్యాహ్నం 1:00 గంటకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సమావేశం.

మధ్యాహ్నం 2:30 గంటలకు 1-జన్‌పథ్‌లో నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే సరస్వత్‌తో భేటీ.

మధ్యాహ్నం 3:00 గంటలకు ఢిల్లీ మెట్రో ఎండీతో సమావేశం. ఈ సమావేశంలో రాష్ట్రంలో మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చ జరుగనుంది.

మధ్యాహ్నం 3:30 గంటలకు మూర్తి మార్గ్-3లో జరిగే పీవీ నర్సింహారావు సంస్మరణ సభలో ప్రసంగం.

రాత్రి 7:00 గంటలకు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం.

జులై 16 (బుధవారం)

ఉదయం 10:00 గంటలకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుక్ ఎల్ మాండవీయతో భేటీ.

మధ్యాహ్నం 2:30 గంటలకు జలశక్తి భవన్‌లో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశం.

సాయంత్రం 4:30 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ.

రాత్రికి ఢిల్లీలోనే బస చేసి, జులై 17 (గురువారం) ఉదయం 9:30 గంటలకు అమరావతికి తిరుగు ప్రయాణం.

ఈ పర్యటనలో ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించి, అవసరమైన నిధులు, ప్రాజెక్టులకు మద్దతు కోరనున్నారు.

# విద్వేష ప్రసంగాలపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు.. కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలకు కీలక ఆదేశాలు

- **మొదటి పేజీ తరువాయి**

సుప్రీంకోర్టు సూచించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠా పనోలిపై వజహత్ ఖాన్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. విద్వేషపూరిత ప్రసంగాలు చేసేవారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించింది. ఇటువంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని నియంత్రణ చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ప్రజలు కూడా ఇటువంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలని సూచించింది. ఇక్కడ సెన్సార్‌షిప్ గురించి మాట్లాడటం లేదని, కానీ ప్రజలు మాత్రం ఆత్మపరిశీలన చేసుకోవాలని పేర్కొంది. సామాజిక మాధ్యమాల్లో విభజన ధోరణిని అడ్డుకోవాలని వ్యాఖ్యానించింది. భావప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుతమైన ఆంక్షలు సరైనవేనని సుప్రీంకోర్టు పేర్కొంది. భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు కోరింది.

# గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు... రాష్ట్రపతి భవన్ ప్రకటన

- **మొదటి పేజీ తరువాయి**

కేంద్రం నియమించింది. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది.

విజయనగరానికి చెందిన అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకుడు మరియు పొలిట్ బ్యూరో సభ్యుడు. గతంలో ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. రాజకీయంలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న ఆయన, విజయనగరం రాజవంశానికి చెందిన ప్రముఖ వ్యక్తి. ఆయన గోవా గవర్నర్‌గా నియమితులవడంపై టీడీపీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇక, హర్యానా గవర్నర్‌గా ఇప్పటివరకు బండారు దత్తాత్రేయ సేవలందిస్తూ వచ్చారు. ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్‌ను కేంద్రం నియమించింది. విద్యారంగంలో ప్రముఖుడైన ఘోష్, ఈ కీలక పదవిని చేపట్టనున్నారు. అలాగే, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా నియమితులయ్యారు.

తెలుగు రాష్ట్రాల నుంచి గవర్నర్‌లుగా పనిచేసిన వారి సంఖ్య గణనీయంగా ఉంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల్లో 20 మంది తెలుగు వారు గవర్నర్‌లుగా సేవలందించారు. వీరిలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన ప్రముఖులు కూడా ఉన్నారు.

# ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- **మొదటి పేజీ తరువాయి**

ఇలాంటి సేవలను పోర్టల్ ద్వారా సాధారణ రైతులు సైతం వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఇప్పుడు అందరికీ కల్పిస్తోంది. అలాగే డ్రోన్లతో టెక్నాలజీని వినియోగించుకుని సర్వేలు చేపట్టడం, పెద్దఎత్తున పనులు చేపట్టే సందర్భంలో డ్రోన్లతో పర్యవేక్షించడం, సెక్యూరిటీ, మ్యాపింగ్ వంటి సేవలు డ్రోన్ల ద్వారా చేపట్టవచ్చు. ఈ తరహా సేవలను ఇకపై డ్రోన్ మార్ట్ ద్వారా పొందవచ్చు. డ్రోన్ మార్ట్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ అందుబాటులోకి తెచ్చారు. డ్రోన్ సేవలు అవసరమైన వారికి సర్వీస్ ప్రొవైడర్లను డ్రోన్ మార్ట్ పోర్టల్ అందుబాటులోకి తెస్తుంది. ప్రభుత్వ విభాగాలను.. వివిధ సంస్థలను.. సర్వీస్ ప్రొవైడర్లను ఈ పోర్టల్ అనుసంధానం చేస్తుంది. సర్వీస్ ప్రొవైడర్లతో కస్టమర్లు సర్వీస్ ఛార్జీలపై సంప్రదింపులు

జరిపే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన సేవలతో పాటు.. ఈ పోర్టల్ భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు. డ్రోన్ సేవలు సామాన్యులకు అందుబాటు ధరల్లో ఉండేలా చూస్తే.. మరింత ఆదరణ పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్, చైనా సంబంధాలు ప్రపంచానికి మేలు చేస్తాయి

- **మొదటి పేజీ తరువాయి**

కీలక నిర్ణయాలు తీసుకోవాలని, మంచి ఫలితాలు రావాలని కోరుకున్నట్లు చెప్పారు. ఇరుదేశాల విదేశాంగ శాఖ మంత్రుల సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ, దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అక్టోబర్ 2024లో మోదీ, జిన్‌పింగ్ సమావేశమయ్యారని, నాటి నుంచి సంబంధాలు సానుకూల దిశలో ముందుకు సాగుతున్నాయని అన్నారు. రెండు దేశాలు కూడా బాధ్యతాయుతంగా కొనసాగించాలని వ్యాఖ్యానించారు. క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకొని చర్చించుకుంటే రెండు దేశాలకు మేలు జరుగుతుందని అన్నారు. ఐదేళ్ల విరామం అనంతరం మానససరోవర్ యాత్ర పునఃప్రారంభమైందని, ఇందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇందుకు చైనాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తవుతుందని పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాల విషయంలో గత తొమ్మిది నెలల్లో కీలక పురోగతి సాధించామని, సరిహద్దు వెంబడి ఘర్షణ వాతావరణం లేకుండా చూసుకున్నామని ఆయన అన్నారు. ఆర్థికంగా రెండు బలమైన దేశాలు కలిసి ముందుకు వెళితే త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని జైశంకర్ అన్నారు. భారత్, చైనా సంబంధాలు ప్రపంచానికి కూడా మేలు చేస్తాయని అభిప్రాయపడ్డారు. రేపు జరగనున్న సమావేశంలో తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటువాదం తదితర అంశాలపై చర్చ జరగాల్సి ఉందని అన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయాలనే కృత నిశ్చయంతో భారత్ ఉందని జైశంకర్ అన్నారు. విదేశాంగ మంత్రిగా ఇరుదేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత వాంగ్ యీపై ఉందని అన్నారు.

# ర్యాంకర్లను సన్మానించిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

- **మొదటి పేజీ తరువాయి**

జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఈ విద్యార్థులు రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు" అని సోషల్ మీడియా వేదికగా ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాధనను కొనియాడిన మంత్రి, రాష్ట్రంలోని ఇతర విద్యార్థులకు వారు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

# పేర్ని నానీ నీకంత కొవ్వు పట్టిందా? వంశీ ఇలా మాట్లాడే ఊచలు లెక్కబెట్టి వచ్చాడు

- **మొదటి పేజీ తరువాయి**

రావడంతో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు గాడిన పడ్డాయి. కానీ వైసీపీ, జగన్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనలు, చర్యల వలన రాజకీయాలు రోడ్డున పడుతున్నాయి. సినిమాల్లో రాజనాల కుట్రలు కుతంత్రాలు ఎలా ఉండేవో నేడు జగన్ రెడ్డి కుట్రలు అలా ఉంటున్నాయి. రాజకీయాల్లో విలువలు లేకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు. మాజీ మంత్రి పేర్ని నాని వాడే భాష ఏంటి? ప్రజలు ఛీ కొట్టినా ఇంకా సిగ్గు రాలేదా? ఒకప్పుడు ఇలా మాట్లాడే వల్లభనేని వంశీ జైలుకు పోయి ఊచలు లెక్కపెట్టి బ్రతుకు జీవుడా అంటూ బయటకి వచ్చాడు. జగన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు శాసనసభలో ఏమి స్క్రిప్టు ఇస్తే అది మీరు చదవాలి. అలా రాసి చదవమంటే నేను చదవను అని మాగుంట శ్రీనివాసులు పక్కకి నెట్టేశాడు. ఈరోజు పేర్ని నానిలాంటి వారు జగన్ రెడ్డి రాసిచ్చిన స్క్రిప్టును చదివేస్తూ ఘోరంగా మాట్లాడుతున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**చంద్రబాబు గారితో నువ్వు గాని, జగన్ రెడ్డి గాని నడవగలరా?**

"చంద్రబాబు గారికి 76 ఏళ్లు అంటూ అవహేళన చేస్తావా పేర్ని నాని? నీకు అంత కొవ్వు పట్టిందా? ఆయనతో పాటు రామతీర్థం, అలిపిరి కొండ ఎక్కగలవా? అలిపిరి బాంబ్ బ్లాస్ట్ లో చావును చూసి తిరిగొచ్చి హీరోగా నిలిబడిన వ్యక్తి చంద్రబాబు గారు. మీ రాజ్యంలోనే అనపర్తిలో పోలీసులు చంద్రబాబు గారిని నిలువరిస్తే 7 కి.మీ నడిచారు. నాడు ఆయనతో పాటు పోలీసుల నడవలేకపోయారు. చంద్రబాబు పేరు చెబితేనే వణుకు వచ్చే వ్యక్తి పేర్ని నాని. ఏ ఫైలు మీదనైనా సంతకం పెట్టాలంటే పేర్ని నానికి చెయ్యి వణుకుతుంది. 40 ఏళ్లు రాగానే నాపని అయిపోయింది, నా కొడుకును పెట్టుకుంటానని తప్పించుకున్న నువ్వు చంద్రబాబు గారి గురించి మాట్లాడుతావా? సబ్జెక్ట్ పరంగా గాని, విజన్ పరంగా గాని ఎలా చూసుకున్న చంద్రబాబు గారి ప్రక్కన జగన్ రెడ్డి ఒక్క నిమిషం కూడా కూర్చోలేడు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారిని, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ గారిని ఒరే తురే అంటావా? నోరు అదుపులో పెట్టుకో!" అని హెచ్చరించారు.

**రప్పా రప్పా అంటూ సినిమా తీయండి**

"నాడు వల్లభనేని వంశీ, కొడాలి నాని... నేడు పేర్ని నాని, ప్రసన్న కుమార్ రెడ్డిలకు ఏమైంది? రాష్ట్రాన్ని అరాచకరాజ్యంగా మార్చాలని వైసీపీ చూస్తుంది. గంగమ్మ తిరునాళ్ళలో పొట్టేలు తలలు నరికినట్లు రప్పా రప్పా నరకాలా అని ప్లేకార్డులు ప్రదర్శిస్తే తప్పేంటని జగన్ రెడ్డి మాట్లాడాడు. వైసీపీ ఆలోచనలు ఏంటో రప్పా రప్పా అని బూతుల డైరెక్టర్ రాంగోపాల్ వర్మచేత సినిమా తీయించండి. రాజకీయాల్లో పేర్ని నాని లాంటి వారిని చూసి మేము రాజకీయాల్లో ఉన్నామని చెప్పుకోవడానికే సిగ్గుపడాల్సి వస్తుంది. రాజకీయ నాయకులు అంటే ప్రజలకు దురభిప్రాయాన్ని ఏర్పడేడట్లు వైసీపీ చేసింది. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎంతోమంది మహానేతలు రాష్ట్రపతి, ప్రధానులు అయ్యారు. అలాంటి రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డిలాంటి రాజకీయ ఉన్మాదులను చూస్తుంటే నవ్వాలో ఏడవాల్లో తెలయడం లేదు. కొడాలి నాని, వల్లభనేని వంశీ అంతపెద్ద హీరోలు అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎక్కడికి పోయి దాక్కున్నారు?" అని ప్రశ్నించారు.

**దేశ ప్రధానికే చంద్రబాబు ఆదర్శంగా నిలిచారు**

చంద్రబాబు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. పక్క రాష్ట్రాలు చంద్రబాబు గారి విజన్‌ను చూసి నేర్చుకుంటున్నాయి. సాక్షాత్ దేశ ప్రధానే చంద్రబాబు చేస్తున్న ఐటీ అభివృద్ధుని చూసి నేను గుజరాత్‌లో అమలు చేశాను అని అన్నారు. జగన్ రెడ్డి ఏమి చేశాడో ఒక్కటి చెప్పండి. ఏదైనా ఉందా అంటే బాబాయిని చంపడం, తల్లి చెల్లిని గెంటేయడం, ఇంకో చెల్లి నా తండ్రిని చంపిన వారి పేర్లన్ని ఉన్నాయి అరెస్ట్ చేయండని కోర్టు చుట్టు తిరగడం. ఇటువంటి రక్త చరిత్ర ఉన్నవ్యక్తి దేశంలో ముఖ్యమంత్రిగా చేసిన వారి చరిత్రలో జగన్ రెడ్డి తప్పించి మరెవ్వరూ లేరు. కుటుంబాలపై మాటల దాడి చేస్తుంటారు. మా తల్లిదండ్రులపై కాకాణి గోవర్ధన్ రెడ్డి, చంద్రబాబు గారి కుటుంబంపై వల్లభనేని వంశి దూషించారు. ఇటువంటి వ్యక్తులను పార్టీలో పెట్టుకొని రాజకీయాలను, వ్యవస్థలను భ్రష్టు పట్టించిన వ్యక్తి జగన్ రెడ్డి. వెంటనే ఈ విషయంలో జగన్ రెడ్డి కలగజేసుకొని పేర్ని నాని చేత క్షమాపణలు చెప్పకపోతే వైసీపీ అనే పార్టీ తుడుచుపెట్టుకుపోతది. పద్ధతిగా ఉండి క్షమాపణలు చెప్పండి" అని డిమాండ్ చేశారు.

**కూటమి ప్రభుత్వంలో రాజకీయ కక్షలు లేవు... తప్పు చేస్తే శిక్ష తప్పదు**

చట్టం తనపని తాను రాజ్యాంగబద్ధంగా చేసుకుంటూపోతుంది. ఎటువంటి రాజకీయా కక్షలు మేము చేయడం లేదు. రాజకీయ విరుధిని అరెస్ట్ చేయాలనే మనస్తత్వం ఉన్న వ్యక్తి చంద్రబాబు గారు కాదు. తప్పు చేసిన ప్రతి ఒక్కడు ఎంత స్థాయిలో ఉన్న చట్టం ముందు నించుపెడుతున్నాం. వారు శిక్ష అనుభవించడం తప్పదు. అది ప్రశన్నకుమార్ రెడ్డి అయినా, వల్లభనేని వంశి అయినా. వైసీపీ నాయకులు వారంతట వారే రొచ్చుగుంటలో దిగి ఏదిపడితే అది మాట్లాడుతూ జైలుకు పోయే పరిస్థితిని తెచ్చుకుంటున్నారు. ఒక మనిషిని నిన్ను చంపేస్తే దిక్కెవరు అనడం సెక్షన్ 307 కింద వచ్చినప్పుడు, రాత్రికి వేసేసి పగలు పరామర్శించండి అని పేర్ని నాని అన్న వ్యాఖ్యలు 307 సెక్షన్ కింద రాదా? ఇప్పుడు పేర్ని నానిని వదిలేస్తే అదే బాటలు మిగిలిన వైసీపీ నాయకులు కూడా మాట్లాడతారు" అని సోమిరెడ్డి ధ్వజమెత్తరు.

# ఉపాధి హామీ పనుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**అనంతపురం, పెన్ పవర్ జూలై 14 :** ఉపాధి హామీ పనుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం సాయంత్రం ఉపాధి హామీ పథకం పనులు, తదితర అంశాలపై డ్వామా పిడి, ఎంపీడీవోలు, ఏపీడిలు, ఏపీఎంలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద లేబర్ బడ్జెట్, వాటర్ కన్జర్వేషన్ స్ట్రక్చర్స్, జల్ సంజయ్ జన్ భాగీదరి పనులు చేపట్టడంపై దృష్టి సారించాలన్నారు. లేబర్ బడ్జెట్ కు సంబంధించి విడపనకల్లు, వజ్రకరూరు మండలాల్లో పురోగతి తక్కువగా ఉందని, పురోగతి చూపించాలన్నారు. డైలీ లేబర్ టర్నోవుట్ కి సంబంధించి 83 పంచాయతీలలో ఉపాధి పనులు చేయడం లేదని, ఏ పంచాయతీలో కూడా పనిచేయడం లేదనేది రాకూడదని, అన్ని పంచాయతీలలో పనులు కల్పించాలన్నారు. ఫారంపాండ్స్ కి సంబంధించి మంజూరైనవి గ్రౌండింగ్ చేయించాలని ఆదేశించారు. రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ కింద పెండింగ్ ఉన్న పనులు వేగవంతంగా గ్రౌండింగ్ చేయించాలని, గ్రౌండింగ్ అయినవి పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ ఫిట్టింగ్ కు సంబంధించి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

# ఒంటిమిట్టలో అన్నప్రసాద వితరణకు చర్యలు

## టిటిడి ఈవో జె.శ్యామలరావు



**ఒంటిమిట్ట పెన్ పవర్ జూలై 14 :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో భక్తులకు పూర్తి స్థాయిలో అన్నప్రసాద వితరణకు చర్యలు చేపట్టాలని టిటిడి ఈవో జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని కార్యానిర్వాహణాధికారి ఛాంబర్ లో జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మంతో కలిసి సోమవారం అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఒంటిమిట్టలో ఏప్రిల్ 11వ తేదీన జరిగిన శ్రీకోదండరామ స్వామి కల్యాణోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తిరుమల తరహాలో ఒంటిమిట్టలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ఒంటిమిట్టలో భక్తులకు పూర్తి స్థాయిలో అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈవో ఆదేశించారు . ఆలయం వద్ద ప్రస్తుతం తాత్కాలికంగా జర్మన్ షెడ్స్ ఏర్పాటు చేసి ఆగష్టు మాసం నుండి అన్నప్రసాదాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు ఇంజనీరింగ్, అన్నప్రసాదాల విభాగం అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. అన్నప్రసాదాల వితరణకు అవసరమైన మౌళిక సదుపాయాలు, వంట సామాగ్రి, అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ, సీఈ టివి సత్యనారాయణ, ఎస్.ఈలు జగదీశ్వర్ రెడ్డి, మనోహరం, అన్నప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులు న్యాయం అడిగితే అరెస్టులా?

## ఉద్యమాలను అరెస్టులతో ఆపలేరు : ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



**కడప పెన్ పవర్ జూలై 14 :** దళితులు చేస్తున్న న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, గత 29 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తూఉంటే అధికారులు స్పందించకపోవడం , పోలీసులతో ఉద్యమాలను అణిచివేయాలని, టెంట్ ను తొలగించి దళితులను భయబ్రాంతులకు గిరిచేయడం తగదని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. సోమవారం కడప ఆర్డీవో కార్యాలయం నందు ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలైన దళితుల సమస్యలను పరిష్కరించాలని పోలీసులను మోహరింపచేసి గంటల తరబడి అరెస్టుకు ప్రణాళికలు చేసే బదులు పది నిమిషాలలో అధికారులు కూర్చుని సమస్యను పరిష్కరించవచ్చునని అడిగితే పోలీసులను పెట్టి అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు ప్రభుత్వాలు వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా న్యాయం అడుగుతున్న దళితులపై పోలీసుల ఉక్కు పాదాలను మోపడం ఏమిటని అయన ప్రశ్నించారు, సమస్యలను అధికారులు పరిష్కరించ కుండా ఉద్యమాలను అరెస్టులతో ఆపుతామనుకోవడం అవివేకమని అన్నారు. దళితుల ఆందోళనలను అణచివేయటానికి పెద్ద సంఖ్యలో ఆయన అన్నారు. పాత కడప దళితుల భూమి సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారు ఏఐసీసీ కోఆర్డినేటర్ ఎస్ ఎ సత్తార్, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మదగలం ప్రసాద్, వెంకటేష్, రాయలసీమ మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి,తస్లిమ్ రమేష్ బాబు, దివాకర్, గోపాల్, వీరయ్య, బాబు చిన్న సుబ్బయ్య, కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఓబయ్య, ఓబులేసు, సిపిఐ యం యల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి బ్యూ రాము, ఎమ్మార్పీఎస్ నాయకులు బీసీ గంగులు, ఆంజనేయులు, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.





# శానిటేషన్ కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలి

## అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తం కావాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, పెన్ పవర్ జూలై 14 :** జిల్లాలో అంటువ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ కార్యక్రమాలు ముమ్మరంగా జరిగేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం శానిటేషన్, సీజనల్ వ్యాధులు, టేక్ హెూమ్ రేషన్ అంశాల పై నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు,తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ లు, ఈ వో ఆర్డీ లు, సిడిపిఓ లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున శానిటేషన్ నిర్వహణను ప్రత్యేక డ్రైవ్ గా చేపట్టాలన్నారు.. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామాలు, పట్టణాల్లో క్రమం తప్పకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఇంటింటికీ చెత్త సేకరణ, డ్రైన్లను శుభ్రపరచడం, తాగునీటి పైపులైన్లు లీకేజిలు లేకుండా చేయడం, తాగునీటి ట్యాంకులను శుభ్రపరచడం కచ్చితంగా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఈ అంశాలపై రోజువారీ పర్యవేక్షణ చేయాలన్నారు.. చిప్పగిరి మండలంలోని ఏరూరు గ్రామంలో, కోడుమూరు మండలంలోని కోడుమూరు - 3, ప్యాలకుర్తి గ్రామాల్లో, హెూళగుంద మండలంలోని హెబ్బటం గ్రామంలో, కోసిగి మండలంలోనీ చీర్తనకళ్ గ్రామంలో, ఓర్వకల్లు మండలంలోని లొద్దిపల్లె గ్రామంలో, పెద్దకడుబూరు మండలంలోని నౌలేకళ్ గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగడం లేదని ఐవిఆర్ఎస్ ద్వారా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని, ఎందుకు పారిశుధ్య చర్యలు చేపట్టడం లేదని కలెక్టర్ ఎంపిడిఓ, ఈఓఆర్డి లను ప్రశ్నించారు. ఈ గ్రామాల్లో ప్రత్యేకంగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..సక్రమంగా పనిచేయని సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని మున్సిపాలిటీ లలో కూడా క్రమం తప్పకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలో మలేరియా కేసులు లేనప్పటికీ అక్కడక్కడ డెంగ్యూ, చికెన్ గున్యా కేసులు నమోదు అవుతున్నందున అధికారులు అప్రమత్తం కావాలన్నారు.. వ్యాధులు ప్రబలకుండా డ్రైన్ల క్లీనింగ్, ఫాగింగ్ , డ్రై డే లాంటి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సి.బెళగల్, కృష్ణగిరి, కర్నూలు మండలంలో నమోదైన డెంగ్యూ కేసుల గురించి అధికారులతో ఆరా తీశారు... వాటర్ బార్న్, వెక్టార్ బార్న్ వ్యాధులు ప్రబలకుండా రోజు వారి పర్యవేక్షణ చేయడంతో పాటు నివారణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆదోని, దేవనకొండ, హాలహర్వి, కృష్ణగిరి మండలాల్లో ఇంకా కొన్ని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఫంక్షనింగ్ లో కి రాలేదని, నిర్మాణంలో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేసి చెత్త సంపద తయారీ కేంద్రాలను ఆపరేషన్ లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు...ఆలూరు మండలంలో 34 ట్యాంకుల్లో 9 మాత్రమే (26 శాతం) ట్యాంక్ క్లీనింగ్ లు శుభ్రపరిచారని, ఎందుకు చేయడం లేదని కలెక్టర్ ఎంపిడిఓ ను ప్రశ్నించారు.. పంచాయతీ సెక్రటరీ లపై ఎందుకు చర్యలు తీసుకోలేదని కలెక్టర్ డిపివో ను ప్రశ్నించారు. జిల్లాలో బాల సంజీవని, టేక్ హెూమ్ రేషన్ కిట్ల పంపిణీ ని పోషన్ ట్రాకర్, బాల సంజీవని యాప్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ సిడిపిఓ లను ఆదేశించారు. వంద శాతం పంపిణీ చేసి యాప్ లో కచ్చితంగా అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆదోని, ఎమ్మిగనూరు సిడిపిఓ లు ఈ అంశంలో చాలా వెనుకబడి ఉన్నారని, అంగన్వాడి వర్కర్ లకు శిక్షణ నిర్వహించి ఆన్లైన్ లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పురోగతి చూపకపోతే సంబంధిత సిడిపిఓ లపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. టెలి కాన్ఫరెన్స్లో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఐసిడిఎస్ పిడి నిర్మల, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, అదనపు డిఎంహెచ్ఓ డా. భాస్కర్ రాజు, డిపిఓ భాస్కర్, మలేరియా అధికారి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# 17న ఆదోని లో మెగా జాబ్ మేళా : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పెన్ పవర్ జూలై 14 : రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం నిర్వహిస్తున్న జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకొని వారి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జూలై 17 వ తేదీన ఆదోని లో ఏర్పాటు చేయనున్న జాబ్ మేళా కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధ్వర్యంలో జూలై 17 వ తేదీన నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఆదోని సాయి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు... జాబ్ మేళాలో 11 ప్రైవేటు కంపెనీలలో ఉన్న 450 ఖాళీలను భర్తీ చేయడం జరుగుతోందని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జాబ్ మేళా జూలై 17 వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 సం.ల నుండి 35 సం.ల లోపు వయసు కలిగి, 10 వ తరగతి నుండి డిగ్రీ, బిటెక్, పిజి చదివిన వారు జాబ్ మేళాలో పాల్గొన వచ్చుని, అర్హులైన వారు Naipunyam.ap.gov.in/ user రిజిస్ట్రేషన్ లింక్ లో వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.. జాబ్ మేళాలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకునేందుకు 9985496587, 9703993995 నంబర్లను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ , జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, హౌసింగ్ పిడి చిరంజీవి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు..




# విధుల్లోకి రాకపోతే ఎస్మా చట్టం ప్రయోగించి చర్యలు తీసుకుంటాం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, పెన్ పవర్ జూలై 14 :** శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద రూ.3.83 కోట్ల నిధులు విడుదల కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకంపై ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద 3.83 కోట్ల రూపాయల డబ్బులు ఎస్ఆర్ ఇన్ ఫ్రా కాంట్రాక్టర్ అకౌంట్ లో జమ కావడం జరిగిందన్నారు. వేతనాలు లేకపోవడం వల్ల ఏప్రిల్ 6వ తేదీ నుంచి కార్మికులు సమ్మెలోకి వెళ్లడం జరిగిందన్నారు. కార్మికుల జీతాలు పిఎఫ్ చెల్లింపు కోసం ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం ద్వారా డబ్బులు విడుదలకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రోజు ఎస్ఆర్ ఇన్ ఫ్రా కాంట్రాక్టర్ శివారెడ్డి అకౌంట్లోకి సి.ఎఫ్.ఎం.ఎస్ ద్వారా డబ్బులు ప్రభుత్వం నుంచి చెల్లింపు చేయడం జరిగిందని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి సంబంధిత కాంట్రాక్టర్ కింద పని చేసే కార్మికులకు బకాయిలు చెల్లించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.

అలాగే కళ్యాణదుర్గం, రాయదుర్గం బ్రాంచ్ లకు సంబంధించి మార్చి వరకు జీతాలు ఇవ్వడం జరిగిందని, 2023- 24 సంబంధించి ఎస్ఆర్ ఇన్ ఫ్రా వారు కార్మికులకు 16 నెలల పిఎఫ్ బకాయిలు చెల్లించాలని, ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో పీఎఫ్ బకాయిలు చెల్లించేందుకు వీలు కలుగుతుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం నుంచి డబ్బులు రావడంతో కార్మికులు వెంటనే మంగళవారం నుంచి విధుల్లోకి రావాలని, కార్మికులు విధుల్లోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొంతమంది కార్మికుల విధుల్లోకి వచ్చారని, మరికొంతమంది విధుల్లోకి రాలేదని, కార్మికులు విధుల్లోకి రాకపోతే ఎస్మా చట్టం ప్రయోగించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గత ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకు శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం కింద ముగ్గురు కాంట్రాక్టర్లకు 16 కోట్ల రూపాయల డబ్బులు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.డబ్ల్యు.ఎస్ డిఈ శిరీష, కార్యాలయం ఎస్ఈ పిఏ రామారావు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదు

## - జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి



**నంద్యాల పెన్ పవర్ జూలై 14 :** ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదు. అర్జీల పరిష్కారంలో నాణ్యతను పెంచి అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యల పరిష్కారంలో అధికారులు మెరుగైన దృష్టి సారించాలన్నారు. జిల్లాలో రెవెన్యూ, రీసర్వే అంశాలపై ఎక్కువ శాతం ఫిర్యాదులు రావడం జరుగుతుందని అందుకు ఆర్డీఓలు, తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా ఆర్డీఓలు ప్రతి రోజూ తహశీల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించేలా చూడాలన్నారు. రీఓపెన్, గడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష చేయడం జరుగుతుంది కాబట్టి వాటి పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ప్రజా పరిష్కార వేదికకు వచ్చే విభిన్న ప్రతిభావంతుల కోసం 3 సహాయకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు :**

1. సర్వాయి పల్లె గ్రామ కాపరుస్తుడైన అయ్యన్న గారి శ్రీనివాసులు... గ్రామ పొలిమేరలో సర్వేనెంబర్ 165/2 లో 0.45 సెంట్ల భూమి ఇతరులకు ఆన్లైన్ చేసి ఉన్నారని పరిశీలించి తగు న్యాయం చేయగలరని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 2. జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామం వాస్తవ్యులైన సుశీలమ్మ, శ్రీనివాసులు సర్వేనెంబర్ 883 లో 12.08 ఎకరాల పొలం ఇతరులు ఆక్రమించడానికి చూస్తున్నారని... పత్రాలను పరిశీలించి తగు పరిష్కారం చూపగలరని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 3. డోన్ మండలం యాపదిన్నె గ్రామస్తులైన మనోహర్... సర్వే నంబర్ 420/ఏ నందలి 5.92 సెంట్ల విస్తీర్ణంగల తండ్రి నుంచి వారసత్వ భూమిని ఇతరులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని... పరిశీలించి తగు న్యాయం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 326 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. సదురు సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులుపాల్గొన్నారు.

## కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్జేడీ తనిఖీ



**ధర్మవరం పెన్ పవర్ జూలై 14 :** ధర్మవరం పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను 14/07/2025వ తేదీన సోమవారం ఆర్జేడీ డా. డి. నాగలింగా రెడ్డి గారు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.ప్రభాకర్ రెడ్డితో కలసి బోధనా సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ."ఎఫ్. ఆర్. ఎస్ ""టి. ఎల్.పి", "టీచింగ్ డైరీ"...... వంటి బోధనా సంబంధిత అంశాలపై అధ్యాపక బృందానికి అనేక సూచనలు చేశారు. సందేహలను నివృత్తి చేసి వారికి సలహాలు ఇచ్చారు. తరగతి గదులలోకి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడినారు. అనంతరం బోధనా సిబ్బంది మరియు విద్యార్థులతో కలసి రూం నంబరు 15 లో సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా ఎస్. చిట్టెమ్మ, ,డా.బి.త్రివేణి, డా ఎస్. షమీఉల్లా, ఎస్. పావని ,ఎం. పుష్ప, బి . ఆనంద్, జి.మీనా, జి.ధనంజయ...తదితర అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె .ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## కలెక్టర్ ద్వారా ఆరు సం.లకు ఓ మహిళకు న్యాయం : ఆర్డీవో మహేష్



**ధర్మవరం పెన్ పవర్ జూలై 14 :** ధర్మవరం రెవెన్యూ డివిజన్లో రామగిరి మండలం గంతి మర్రి గ్రామానికి చెందిన కుమారి పోలేరమ్మ నివాస స్థలానికి ఆరు సంవత్సరాల తర్వాత కలెక్టర్ చేతన్ ద్వారా తగిన న్యాయం జరిగిన సంఘటన చోటుచేసుకుంది. ఈ వివరాలను ఆర్డిఓ మహేష్ వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుమారి పోలేరమ్మ గత కొన్ని సంవత్సరాలుగా తమ నివాస స్థలానికి సంబంధించి ఒక సమస్యను ఎదుర్కొంటున్నారు అని, ఆమె నివాసానికి ఆనుకుని ఉన్న కొంతమంది వ్యక్తులు, ఆమె స్థలంపై అనధికారికంగా కాంపౌండ్ గోడ, మెట్లు (స్టెప్స్) ఎలక్ట్రికల్ వైర్లను ఏర్పాటు చేసినట్లు ఆమె ఫిర్యాదులో తెలపడం జరిగిందన్నారు. ఈ సమస్యకు సంబంధించి గత ఆరేళ్ల కాలంలో ఇప్పటివరకు ఆమె సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా, సరైన స్పందన రాకపోవడంతో చివరికి జిల్లా కలెక్టర్ నువ్వు ఆశ్రయించడం జరిగిందన్నారు. కలెక్టర్ ఈ సమస్యను పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ధర్మవరం రెవిన్యూ డివిజనల్ అధికారి గా మాకు ఆదేశించడం జరిగిందన్నారు. తదుపరి రెవిన్యూ అధికారులు పరిశీలన నిర్వహించి, అక్రమంగా నిర్మించిన కాంపౌండ్ గోడ, మెట్లు ఎలక్ట్రికల్ తీగలు నిజంగా కుమారి పోలేరమ్మ స్థలంలోనే ఉన్నట్లు గుర్తించి, తక్షణమే వాటిని తొలగించడం జరిగిందన్నారు. అనంతరం, భవిష్యత్తులో ఇలాంటి వివాదాలు మళ్లీ తలెత్తకుండా ఉండేందుకు అధికారులచే స్థలాన్ని కొలతలు వేసి స్పష్టమైన బౌండరీని గుర్తించటం జరిగిందన్నారు. తదుపరి కుమారి పోలేరమ్మ సందర్భంగా జిల్లా కలెక్టర్ , ఆర్డీఓకు, రెవిన్యూ అధికారులందరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలపడం జరిగిందన్నారు.

## టిడిపి మహిళా కార్యకర్త కుటుంబానికి పరిటాల శ్రీరామ్ ఆర్థిక సహాయం అందవేత



**ధర్మవరం పెన్ పవర్ జూలై 14 :** తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే అనారోగ్యంతో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా కార్యకర్త బళ్ళారి నాగరత్నమ్మ కుటుంబానికి పరిటాల శ్రీరామ్ తరపున టిడిపి నేతలు మృతురాలు భర్త బళ్లారి వెంకటేష్ కు 40 వేల రూపాయలు తెలుగుదేశం పార్టీ నేతల చేతులు మీదుగా ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన బళ్లారి నాగరత్నమ్మ పార్టీలో ఎన్నో సేవలు అందించిందని, ఆమె అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని తెలిపారు. నాగరత్నమ్మ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు.

## 21న జాబ్ మేళా : నంద్యాల కలెక్టర్



**నంద్యాల పెన్ పవర్ జులై 14 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని ఎన్టిఆర్ షాదిఖానా, ఆత్మకూరు బస్టాండ్ నందు, నంద్యాలలో జూలై 21న మెగా జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు గౌరవ జిల్లా కలెక్టర్ రాజకుమారి డిఆర్ఓ రాము నాయక్ మున్సిపల్ కమిషనర్ శేషన్న , ఎస్డిసి రాంభూపాల్ రెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి. అధికారిశ్రీధర్ రెడ్డి జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి సోమ. శివారెడ్డి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి గారు ఈ జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ జాబ్ మేళాకు 11ప్రైవేటు కంపెనీలు అపోలో ఫార్మసీ, టాలెంట్ వర్క్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎల్ఎంఎస్ కార్పొరేట్ సర్వీసెస్, హ్యాపీ మొబైల్స్, హిటిరో ల్యాబ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, ఫ్యూచర్ ప్రాపర్టీ, ఆర్ ఎస్ బి ట్రాన్స్మిషన్ ప్రైవేట్ లిమిటెడ్, మహీంద్రా అండ్ మహీంద్రా, మెడ్ ప్లస్ లకు చెందిన హెచ్ ఆర్ ప్రతినిధులు పాల్గొంటారని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనుటకు పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, మరియు పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులన్నారు. కావున జిల్లా లోని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగము చేసుకో గలరని తెలియ జేశారు. వీటికి సంబంధించిన ఇతర వివరముల కొరకు 9182217075, 9951400588 నెంబర్లకు సంప్రదించాలని తెలియజేశారు.

### కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండీ

## ఆర్మీ అటాచ్ క్యాంపునకు ఎంపికైన ఎన్.సి.సి. క్యాడెట్లు



**ధర్మవరం పెన్ పవర్ జూలై 14 :** ధర్మవరం పట్టణంలోని కె.హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్.సి.సి.. యూనిట్ లో గల ద్వితీయ ,తృతీయ సంవత్సరంలోని మొత్తం 8 మంది ఎన్.సి.సి. క్యాడెట్లు సికింద్రబాద్ లో 76 ఇన్ఫాంట్రీ బ్రిడ్జ్ ఆధ్వర్యములో 15 జూలై నుండి 24 జూలై వరకు జరగబోవు ఎన్.సి.సి.క్యాంపుకు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్, డాక్టర్ కె. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి అరుదైన అవకాశం సొంతం చేసుకోవడం కళాశాలకు, ఎంతో గర్వకారణమని, జవాన్ల దైనందిన జీవితం ఉదయం 5.30కు నుండి రాత్రి 9.30 వరకు ఉండే శిక్షణను చాలా దగ్గరగా చూసే అవకాశం క్యాడెట్లకు దక్కనుంది అని తెలిపారు. ఈ పది రోజుల క్యాంపు జీవితంలో అత్యున్నత స్థానానానికి చేరుటలో కీలక పాత్ర పోషిస్తుందని ఎన్.సి.సి.క్యాడెట్లకు అభివందనలు తెలిపారు. ఈ క్యాంపులో కర్నూలు గ్రూపు నుండి 55 మంది క్యాడెట్లు ఎంపిక కాగా అందులో 8 మంది మన కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో గొప్ప విషయమని ఎన్.సి.సి.ఎ.ఎన్.ఓ. లెఫ్టినెంట్ యస్. పావని, డాఎం బి. గోపాల్ నాయక్ తదితర అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ క్యాంపుకు ద్వితీయ సంవత్సరం చదువుతున్న బి. లక్ష్మన్న, ఎమ్. నిఖిల్, ఎస్. సాయి నిఖిల్, ఏ. బాల ఓబులేసు, జె. వెంకట సాయి కృష్ణ, తృతీయ సంవత్సరము చదువుతున్న టి. పోతి రెడ్డి, కె. ధనుష్, ఎస్ అహమ్మద్లు ఎంపికైనారు అని తెలిపారు.

## సర్వేనెంబర్ 650-2 కు న్యాయం చేయండి

- సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ - ఏఐటియుసి నాయకులు ఎర్రం శెట్టి రమణ



**ధర్మవరం పెన్ పవర్ జూలై 14 :** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో 650-2 సర్వే నెంబర్ లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులకు దక్కాల్సిన రెండు ఎకరాల భూమిని కొంతమంది అన్యాక్రాంతం చేసి, ఆ భూమిలో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు అని. ఆ కట్టడాలు వెంటనే తొలగించి, అక్రమార్కుల పైన వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ పుట్టపర్తిలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పూలేశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎర్రం శెట్టి రమణ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా ఈ సర్వే నెంబర్ పైన అనేక పోరాటాలు సల్పడం జరిగిందని పట్టణంలోని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించలేక పోవడం దారుణమని తెలిపారు. న్యాయపరంగా ఆ సర్వే నెంబర్ లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషియన్ కార్మికులకు దక్కాల్సి ఉందని, కొంతమంది అక్రమంగా ఆక్రమించి అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆ సర్వే నెంబర్లు వెనివెంటనే విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, రామకృష్ణ, సుబ్బు, చిన్న, జనార్ధన్, మస్తాన్, బాబావాలి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## కేతిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం





**ధర్మవరం పెన్ పవర్ జూలై 14 :** ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి&హిందూపురం పార్లమెంట్ పరిశీలకుడు రెడ్డప్పగారి రమేష్ కుమార్ రెడ్డి గారు, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉష చరణ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బాబు షూరిటీ మోసం గ్యారెంటీ చంద్రబాబు మేనిఫెస్టో రీసైక్లింగ్ కార్యక్రమాన్ని ఈరోజు ధర్మవరం పట్టణం గాంధీనగర్ లోని మారుతీ రాఘవేంద్ర కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ కేతిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి&హిందూపురం పార్లమెంట్ పరిశీలకుడు రెడ్డప్పగారి రమేష్ కుమార్ రెడ్డి, సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉష చరణ్ మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 13 నెలలు పూర్తికావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీల నెరవేర్చకుండా ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నాడు ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా చంద్రబాబు మోసాలను ప్రతి ఒక్క గడపకి వెళ్లేలా చంద్రబాబు ప్రజలకు ఎంత బాకీ ఉన్నాడు వారి స్వయంగా తెలుసుకునేలా చంద్రబాబు మేనిఫెస్టో రీసైక్లింగ్ విధానాన్ని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవల గురించి అర్జీదారులకు అర్థమయ్యే భాషలో బొమ్మలు, వీడియోలు రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి





**అనంతపురం, పెన్ పవర్ జులై 14 :** వివిధ రకాల రెవెన్యూ, ఇతర ప్రభుత్వ సేవల గురించి పిజిఆర్ఎస్ ద్వారా అర్జీలను అందించే అర్జీదారులకు అర్థమయ్యే భాషలో బొమ్మలు, వీడియోలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులకు వివిధ రకాల రెవెన్యూ, ఇతర ప్రభుత్వ సేవలు గురించి సరైన విధంగా అర్థమయ్యేటట్లు బొమ్మలు గీయాలన్నారు. స్థానిక భాషలోనే అర్థమయ్యే విధంగా వీడియోలు రూపొందించాలన్నారు. సబ్ డివిజన్ అంటే ఏమిటి, చుక్కల భూమి, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కోర్టులు, మిగులు భూమి అంటే ఏమిటి, సరిహద్దులు చూపించడం, భూమి ఆక్రమణ, జాయింట్ ఎల్పీఎంలు, రీసర్వేలో విస్తీర్ణం తగ్గడం, అలైన్మెంట్, వెబ్లాండ్ కరెక్షన్, ఇళ్ల పట్టా, తదితర అంశాలపై పూర్తిగా అవగాహన కలిగేలా బొమ్మలను గీయాలని, వీడియోలు రూపొందించాలని సూచించారు. అర్జీదారులకు ఏ విధంగా చెప్తే అర్థమవుతుంది, వారు అర్థం చేసుకోగలుగుతారు అనేది తెలియజేసేలా వాటిని తయారు చేయాలన్నారు. కలెక్టరేట్లో ఏముంది, తహసిల్దార్, ఆర్డీవో, జెసి కోర్టులు అంటే ఏమిటి అనేదానిపై కూడా వీడియోలు రూపొందించాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే, క్షేత్రస్థాయి, ఇతర అధికారులకు ఉపయోగపడే విధంగా వీడియోలు ఉండాలన్నారు. దీని ద్వారా అర్జీదారులకు ప్రభుత్వ సేవల గురించి అర్థమయ్యే విధంగా తెలియజేసేందుకు అవకాశం ఉంటుందని, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారం తక్కువగా ఉందని, ఇందుకు కారణం తెలుసుకోవాలని, సచివాలయ మానిటర్ సిస్టం మరింత బలోపతం చేయాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పే నాయక్, రామ్మోహన్, మల్లికార్జున, ఆనంద్, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కమాండ్ కంట్రోల్ రూమ్, పిజిఆర్ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం

లయన్ పి.మన్సూర్ ఖాన్. టిడిపి టౌన్ వైస్ ప్రెసిడెంట్



**కడప పెన్ పవర్ జూలై 14 :** సుపరిపాలనలో తొలిఅడుగు-ఇంటింటికి తెలుగుదేశం రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప శాసనసభ్యులు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి మరియు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు,జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి ఆదేశాల మేరకు 35వ డివిజన్లో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని డివిజన్ ఇంచార్జి రాఘవ బైరకూరు పర్యవేక్షణలో, 151వ బూత్ ఇంచార్జి షేక్ సాధక్ హుస్సేన్, 150వ బూత్ ఇంచార్జి ప్రవీణ్ గారు, తరుణ్ మరియు 35 డివిజన్ జనరల్ సెక్రటరీ వాజీద్ సమక్షంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. టిడిపి అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులను, ప్రజల సంక్షేమం-అభివృద్ధి కోసం చేపట్టిన ప్రతి పనిని, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలంటిని డివిజన్ లోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి అలాగే ప్రజల నుండి సమస్యలు కూడ తెలుసుకోవడం, జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ కడప సిటీ వైస్ ప్రెసిడెంట్ లయన్ పి మన్సూర్ అలీ ఖాన్,129 బూత్ ఇంచార్జి సలీం&మహమ్మద్ గౌస్ , 149 బూత్ కన్వీనర్ షేక్ ఇర్ఫాన్, 151 బూత్ కన్వీనర్ గోపి , 129 బూత్ కో కన్వీనర్లు నిజాం, రఘు పాల్గొన్నారు.

## కలెక్టర్ను కలిసిన నగరపాలక నూతన కమిషనర్



**కర్నూలు పెన్ పవర్ జూలై 14 :** జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాను నగరపాలక నూతన కమిషనర్ పి.విశ్వనాథ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, కలెక్టర్కు కమిషనర్ పుష్పగుచ్ఛం ఇచ్చి, నగరాభివృద్ధిపై చర్చించారు.

## అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు, పెన్ పవర్ జూలై 14 :** అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కర్నూలు అర్బన్ తహసిల్దార్ లాగిన్ లో 21 రోజుల నుండి 2 అర్జీలు, కల్లూరు తహసిల్దార్ లాగిన్ లో 3 అర్జీలు, సర్వ శిక్ష అభియాన్, పిఓ వద్ద 19 రోజుల నుండి 1 అర్జీ, దేవాదాయ శాఖ, డిప్యూటీ కమిషనర్ వద్ద 7 రోజుల నుండి 1 అర్జీ, ఉద్యానవన శాఖ వద్ద 7 రోజుల నుండి 1 అర్జీ, పంచాయతీ రాజ్ ఎస్ఈ వద్ద 7 రోజుల నుండి ఒక అర్జీ చూడకుండా పెండింగ్ లో ఉన్నాయన్నారు..లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, పెండింగ్ లో ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 10, పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 5, సర్వే ఏడి వద్ద 2, కార్మిక శాఖ, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే అర్జీలు రీ ఓపెన్ లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అనురాధ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భారీ& మెగా పరిశ్రమల యాజమాన్యాలు

# సిఎస్ఆర్ కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావాలి






అనంతపురం, పెన్ పవర్ జులై 14 : జిల్లాలో ఉన్న భారీ & మెగా పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్ఆర్ కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సూచించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో భారీ&మెగా పరిశ్రమలతో సిఎస్ఆర్ యాక్టివిటీలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీరో పావర్టీ పీ4, ప్రధాన్ మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్, జల్ శక్తి అభియాన్&జన్ భాగిదరి కార్యక్రమాల్లో భారీ& మెగా పరిశ్రమల యాజమాన్యాలు భాగస్వామ్యం కావాలన్నారు. జీరో పావర్టీ పీ4 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతోందని, ఈ కార్యక్రమం కింద బంగారు కుటుంబాలని దత్తత తీసుకొని వారిని పైకి తీసుకువచ్చేలా పరిశ్రమల యాజమాన్యాలు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ప్రధాన్ మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కింద టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్స్, మందులు లాంటివి సహాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు. జల్ శక్తి అభియాన్&జన్ భాగిదరి కార్యక్రమం కింద క్షేత్రస్థాయిలో వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ని నిర్మించి భూగర్భ జలాలను పెంపొందించేలా పరిశ్రమల యాజమాన్యాలు దృష్టి సారించాలన్నారు. భారీ &మెగా పరిశ్రమల యాజమాన్యాలకు తమ నుంచి అవసరమైన గైడ్ చేస్తామని, సిఎస్ఆర్ యాక్టివిటీల చేపట్టేందుకు వారు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఓ అశోక్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, డ్వామా పీడి సలీం భాష, గ్రౌండ్ వాటర్ డిడి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల కొండపై స్మశానాన్ని తొలగించాలి

### విశ్వ హిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్




**కర్నూలు పెన్ పవర్ జూలై 14 :** విశ్వ హిందూ పరిషత్ కార్యాలయం కర్నూలు లో జరిగిన విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర ప్రచార – ప్రసార విభాగం (మీడియా కన్వీనర్) ల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై కర్నూలు జిల్లా సమితి స్థానిక కే.సీ.కెనాల వద్ద గల వరసిద్ధి వినాయక సభా మందిరం, వినాయక ఘాట్ లో ఏర్పాటు చేసిన మీడియా మిత్రుల సమావేశం లో విశ్వ హిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్ ఇటీవల రాష్ట్రంలో జరిగిన అనేక విషయాలపై మాట్లాడుతూ ఈ సం. రాయచోటి లో మార్చి 4 లో తేదీన శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన అల్లర్లు, అంతకు ముందు అయ్యప్ప స్వామి శోభాయాత్ర పై రాళు ్ళరువ్వి అల్లర్లు రేపిన విషయం అలాగే అదే రాయచోటి జులై 1 వతేదీన అబూబకర్ సిద్ధికి, మహమ్మద్ అలీ అనే ఇద్దరు ఉగ్రవాదులు ఉన్నట్టు అరెస్టు సంచలనం సృష్టించింది. 1995 చెన్నయ్,1999 చెన్నయ్,తిరుచ్చి, కేరళ, కోయంబత్తూరు,మధురైలో అలాగే భాజాపా జాతీయ నాయకుడైన ఎల్.కే.అద్వానీ పై బాంబుదాడుల వంటి తీవ్రమైన నేరాలు చేసి గత ముప్ఫై సం.లు తప్పించుకొని తిరుగుతూ మారు పేర్లతో రాయచోటిలో మకాం వేసి స్థానిక మహిళలను వివాహం చేసుకుని స్థానం ఏర్పరుచుకున్న ఈ ఇద్దరు ఉగ్రవాదులను గుర్తించడంలో నిర్లక్ష్యం వహించిన అన్నమయ్య జిల్లా పోలీసు అధికారి వి.విద్యాసాగర్ నాయుడు ను వెంఠనే సస్పెండ్ చేయాలని, గతంలో జరిగిన మత కలహాలల్లో స్థానిక హిందూ ప్రజల నిరసనలను హిందు జాతీయ సంస్థలు చేసినట్టు గా బురద జల్లి అవమానపరచడమే కాకుండా మదనపల్లిలో జరిగిన హనుమజ్జయంతి సందర్భంగా కూడా హిందువులపై నిర్దాక్షిణ్యంగా లాఠీఛార్జి చేయించారని,నిరంతరం హిందూ సంస్థలపై మాత్రమే నిఘా ఉంచి ఉండీ బాంబు పేలుడు పదార్థాలు కలిగిఉన్న తీవ్రవాదులను తమిళనాడు పోలీసులు వచ్చి చెబితే గానీ పట్టుకోలేని స్థితిలో ఉన్న జిల్లా పోలీసు అధికారి ఉన్నారని దుయ్యబట్టారు. అలాగే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం,ప్రపంచంలోనే మహాక్షేత్రం కలియుగ వైకుంఠం గా పిలిచే తిరుమలలో " స్మశానం" ఉన్నదన్న విషయం కలకలం రేపుతోందని ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మెన్ ఈ విషయంపై నిజానిజాలు హిందూ సమాజానికి తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇంకా మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఉండాల్సిన దేవాలయాలని వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయని అలాగే దేవాలయాలకు చెందిన లక్షలాది ఎకరాల భూములు అన్యాక్రాంతమయ్యాయని మరీ ముఖ్యంగా కర్నూలు జిల్లాలో చాలా భూములు అన్యాక్రాంతమయ్యాయని గత సంవత్సరంలో నీలకంఠేశ్వర స్వామి ఆలయం, జోహారపురానికి చెందిన ఆరు ఎకరాల భూమి విలువ సుమారు 100 కోట్లు అవుతుందని అటువంటి భూమిని ఒక వామపక్ష పార్టీ అన్యాయంగా దురాక్రమణ చేశారని, దీని విషయమై అప్పటి కలెక్టర్ కు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా, నిరసనలు తెలియజేసిన స్పందన కరువైందని ఇటు దేవాదాయ శాఖ కూడా ఈ విషయంలో నిమ్మకు నీరెత్తినట్టుగా ఉన్నదని, ఈ విషయమై దేవాదాయ శాఖ మంత్రి దేవాదాయ శాఖ కమిషనర్ లు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని లేకపోతే విశ్వహిందూ పరిషత్తు ఈ విషయంపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేయడానికి కూడా వెనకాడదని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ కు అమరావతి రాజధానిగా ఉండడం ఎంత అవసరమో ఇస్లాం ఉగ్రవాద కార్యకలాపాలు లేని ఆంధ్రప్రదేశ్ నిర్మించడం కూడా అత్యవసరమని అన్నారు. నిషేధిత పీ.ఎఫ్.ఐ.కార్యక్రమాలు రాయలసీమ లో విస్తరిస్తున్నాయని దీనిని వెంఠనే నిరోధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య,కార్యదర్శి పర్రె కోటేశ్వరరావు, మీడియా కన్వీనర్ మాళిగి భాను ప్రకాష్, కర్నూలు జిల్లా అధ్యక్షులు టి.సీ.మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

### "మధ్యవర్తిత్వంపై న్యాయమూర్తులకు దిశా నిర్దేశం"



**కడప పెన్ పవర్ జూలై 14 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ డాక్టర్ సి.యామిని, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు దేశం కోసం మధ్యవర్తిత్వం పై 10-07-2025 నుండి 16-07-2025 వరకు ఒక వారం అవగాహన ప్రచారం లో భాగంగా జిల్లా వ్యాప్తంగా న్యాయమూర్తులకు వర్చువల్ మీటింగ్ ద్వారా దిశా నిర్దేశం చేయడం జరిగినది. ఈ వారాంతపు కార్యక్రమాలలో మీటింగ్లు మరియు ర్యాలీలు/ వన్ కే వాక్ నిర్వహించాలని సూచించారు. మధ్యవర్తిత్వ ప్రాముఖ్యతను తెలియజేయాలని అన్నారు. ప్రచార మాధ్యమాల్లో విరివిగా ప్రచారం నిర్వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు పాల్గొన్నారు.

### పుష్పగిరికి ఆకుల దర్బార్ కుమార స్వామి ఇన్వర్టర్ వితరణ




**వల్లూరు పెన్ పవర్ జూలై 14 :** వల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ ,పంచ నదీ క్షేత్రం పుష్పగిరి శ్రీ వైద్యనాథ స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీ వైద్యనాథ స్వామి ఆలయం, శ్రీ కామాక్షి దేవి ఆలయం, అభినవ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాలకు ఇన్వర్టర్ ను మైదుకూరుకు చెందిన ఆకుల దర్బార్ కుమార్ బాబు (వైజాగ్ బ్యాంక్ మేనేజర్) సోమవారం వితరణ చేశారు. ఇటీవల రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ పుష్పగిరి లో విద్యుత్తులేని సమయంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అంధకారంలోనే పూజలు చేయవలసి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తూ వార్త రాశామన్నారు.. ఈ వార్తకు స్పందించి వైజాగ్లో బ్యాంక్ మేనేజర్ గా పనిచేస్తున్న మైదుకూరుకు చెందిన ఆకుల దర్బార్ కుమార్ బాబు రచయితకు తాను వితరణ చేస్తానని చెప్పినట్లు బొమ్మిశెట్టి వివరించారు.

### విశ్వహిందూ పరిషత్ ప్రాంత ప్రచార ప్రసార సమావేశం









**కర్నూలు పెన్ పవర్ 13 :** విశ్వ హిందూ పరిషత్ ప్రాంత ప్రచార – ప్రసార సమావేశం ఈరోజు ఉదయం 10:00 గం.లకు విశ్వ హిందూ పరిషత్ కార్యాలయంలో ప్రారంభ మైనది, ఈ కార్యక్రమంలో ఉద్ఘాటన లో విశ్వ హిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి మాన్య శ్రీ డా.రావి నూతల శశిధర్ ఉత్తర, దక్షిణాంధ్ర ప్రాంతాల సంఘటనా మంత్రి మాన్య శ్రీ శ్రీనివాస రెడ్డి ప్రాంత కార్యదర్శి శ్రీ కోటేశ్వర రావు ,ప్రచార – ప్రసార ప్రముఖ్ మాళిగి భానుప్రకాష్ , కర్నూలు జిల్లా అధ్యక్షులు టి.సీ మద్దిలేటి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైనది, మొదటి కాలాంశం సంఘటనా మంత్రి శ్రీనివాస రెడ్డి మార్గదర్శనం చేశారు. 2 వ కాలాంశం లో శ్రీ డా.రావినూతల శశిధర్ మార్గదర్శనం చేశారు, భోజనానంతరం జరిగిన 3 వ కాలాంశంలో శశిధర్ ,శ్రీనివాస రెడ్డి మార్గదర్శనం చేశారు,ఈ సమావేశానికి 6 జిల్లాల ప్రచార – ప్రసార ప్రముఖులు,సహ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభంధకులుగా ఉపేంద్ర నాయక్, నవీన్,బళ్ళారి సాయితేజ, కరణం సుధాకర్, తిమ్మారెడి..కార్యాలయం కార్యకర్త వెంకటేశ్వర్లు తదితరులు వ్యవహరించారు. అనంతరం శ్రీ వినాయక ఘాట్ లో జరిగిన మీడియా మిత్రుల సమావేశం తో కార్యక్రమం సామాన్యమైనది,ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి డా.రావినూతల శశిధర్ ప్రాంత ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య , కార్యదర్శి పర్రె కోటేశ్వరరావు ,ప్రచార – ప్రసార ప్రముఖ్ మాళిగి భానుప్రకాష్ జిల్లా అధ్యక్షులు టి.సీ.మద్దిలేటి , కడప జిల్లా ప్రచార ప్రసార సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

### పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి : డిఆర్వో యం.విశ్వేశ్వర నాయుడు



**కడప, పెన్ పవర్ జూలై 14 :** జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఏపిపిఎస్సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి యం. విశ్వేశ్వర నాయుడు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో డిఆర్వో ఛాంబర్లో.. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహించే క్రింద తెలిపిన నోటిఫికేషన్ సంబందించిన పరీక్షల నిర్వహణపై డిఆర్వో యం. విశ్వేశ్వర నాయుడు ఏపీపీఎస్సీ పరీక్షల జిల్లా ప్రత్యేక అధికారులైన పర్యవేక్షకులు యాన్. అంజమ్మ(సెక్షన్ ఆఫీసర్) మరియు పి. పద్మ ప్రియ(సెక్షన్ ఆఫీసర్)లతో కలిసి పరీక్షల విధులు కేటాయించిన 07 మంది లైజెన్ ఆఫీసర్లు, 07 మంది చీఫ్ సూపరింటెండెంట్లతో మరియు పోలీస్, మెడికల్, విద్యుత్ శాఖదికరులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో పై నోటిఫికేషన్ సంబందించిన పోస్టుల భర్తీ కోసం.. ఈ నెల 15 మరియు 23వ తేది వరకు ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 02.30 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల వరకు నిర్వహించనున్న పరీక్షలను పటిష్టంగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. లైజెన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా జరిగేలా చూడాలని సూచించారు. పోలీసు శాఖ ప్రతి సెంటర్లో బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు, వారి వెంట వచ్చే వారికి ఎలాంటి కొరత లేకుండా ఆయా పరీక్ష కేంద్రాల యాజమాన్యాలు అన్ని వసతులను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.

### నేర్చుకోవడానికి, అర్థం చేసుకోవడానికి

## మనకు ఎల్లప్పుడూ మాటలు అవసరమా?

**- డాక్టర్ సునీత కన్హా శాంతి వనం**



కన్హా పెన్ పవర్ జూలై 14 : వెదురు చెట్టు ఒక ప్రొఫెసర్ తన విద్యార్థులతో కలిసి అడవుల్లో విహరించేందుకు వెళ్లాడు. అకస్మాత్తుగా, సాకేత్ అనే విద్యార్థి ఏట వాలుగా ఉన్న నేలపై నడుస్తుండగా జారిపోయి, క్రిందకు దొర్లిపోవడం ప్రారంభించాడు. అతను కాలువగుంటలో పడబోతుండగా దారిలో అడ్డుగా ఉన్న వెదురు మొక్కకు తగులుకుని, ఆగాడు. వెదురును గట్టిగా పట్టుకుని ఉండడంవల్ల పడిపోకుండా తనని తాను కాపాడుకున్నాడు. వెదురు విల్లులా వంగిపోయింది, కానీ దాని వ్రేళ్ళు బయటకురాలేదు, వెదురు విరిగిపోలేదు కూడా. సాకేత్ వెదురును గట్టిగా పట్టుకుని వ్రేలాడుతూనే ఉన్నాడు. వెంటనే, అతని ప్రొఫెసర్ మిగతా విద్యార్థులందరితో అక్కడికి చేరుకున్నాడు. చెయ్యి అందించి, సాకేత్ ను పైకి లాగాడు. కొంతసేపటికి ప్రొఫెసర్ అందరినీ తన దగ్గరకు పిలిచి సాకేత్ ని ఇలా అడిగాడు – "ప్రాణాన్ని రక్షించిన ఆ వెదురు నీతో ఏదో చెప్పింది, విన్నావా?" విద్యార్థులంతా ఎంతో ఉత్సుకతతో సాకేత్ వైపు చూడటం ప్రారంభించారు. సాకేత్ ఇలా అన్నాడు – "లేదు సార్, ప్రాణ భయంతో ఉండడం వలన నేను పట్టించుకోలేదు.. పైగా చెట్లూ, మొక్కల భాష కూడా నాకు తెలియదు. దయచేసి ఆ సందేశం ఏమిటో చెప్పగలరా?" ప్రొఫెసర్ చిరునవ్వు నవ్వి – "గుంటలో పడిపోతున్నప్పుడు పట్టుకున్న వెదురు నువ్వు ఎలా పట్టుకున్నావో అలా పూర్తిగా వంగిపోయింది. అయినా అది నీకు ఆధారంగా నిలబడి, నీ ప్రాణాన్ని కాపాడింది." ఆ వెదురు మీకు ఇచ్చిన సందేశాన్ని చూపిస్తాను, రండి ',' అని ప్రొఫెసర్ వారిని తీసుకెళ్లి, పక్కనే ఉన్న వెదురు మొక్కను లాగి వదిలేశాడు. ఆ వెదురు లాగినంత దూరం ముందుకు వంగి, వదిలిన వెంటనే తిరిగి తన స్థానంలో నిటారుగా ఉండిపోయింది. "మనం కూడా ఈ వెదురుకు ఉన్నటువంటి మృదుత్వాన్ని, వంగే గుణాన్ని అలవర్చుకోవాలి. బలమైన గాలులు వెదురు పొదలను విపరీతంగా కదిలించడం ద్వారా పూర్తిగా నిర్మూలించడానికి ప్రయత్నిస్తాయి ... ఆ గాలికి అది ముందుకు వెనుకకు ఊగుతుంది కానీ భూమిలో మాత్రం గట్టిగా పాతుకుపోయి ఉంటుంది." "జీవితంలో కష్టమైన పరిస్థితులు వచ్చినప్పుడల్లా కాస్త తలవంచుకుని వినయంగా ఉండు, కానీ విరగకు – అని మీ అందరికీ వెదురు ఇస్తున్న సందేశం ఇదిబీ ఎందుకంటే చెడు దశ దాటిపోయిన తర్వాత, మీరు మళ్లీ మీ పూర్వ స్థితికి చేరుకోవచ్చు అన్నమాట." విద్యార్థులందరూ శ్రద్ధగా వింటూ ఉన్నారు. ప్రొఫెసర్ ఇంకా ఇలా చెప్పారు – "వెదురు ప్రతి ఒత్తిడిని తట్టుకోవడమే కాకుండా, ఆ ఒత్తిడిని తన శక్తిగా మార్చుకుని రెండింతల వేగంతో పైకి లేస్తుంది. మీ జీవితాల్లో కూడా మిమ్మల్నీ అదే సాగే శక్తితో, అదే మృదుత్వంతో ఉండమని వెదురు చెబుతోంది." ఇలా ముగించాడు – "సాకేత్, నాకు కూడా మొక్కల, చెట్ల భాష తెలియదు. ఈ చెట్లు, జంతువులు మాట్లాడలేవు, కానీ అవి వాటి ప్రవర్తన ద్వారా మనకు చాలా నేర్పుతాయి." జీవితంలోని అనేక అధ్యాయాలు, మాటల ద్వారా కాకుండా కేవలం ప్రవర్తనను గమనించడం ద్వారా నేర్చుకోవచ్చు. చైతన్యపు విస్తరణ మనలో మృదుత్వాన్ని పెంచి, మన మొండితనాన్ని, మూర?త్వాన్ని తగ్గిస్తుంది. ఎలాగంటే పండ్లతో నిండిన చెట్టులా. సాగే గుణం ఉండి, మృదుత్వం ఉన్న చెట్టు, ఎక్కువ పండ్లు ఉన్నా, వంగడం ద్వారా పండ్లను నిలబెట్టుకుంటుంది. బిరుసుగా, మొండిగా ఉన్న చెట్టు మాత్రం విరిగిపోతుంది.

**దాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**

### ఫిర్యాదుదారులకు త్వరితగతిన పరిష్కారం అందించండి!

### జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



వైయస్సార్ కడప పెన్ పవర్, జులై 14 : పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని పిర్యాదులు..

1)కడప ఇందిరా నగర్ కు చెందిన గౌతమి మా ఇద్దరు పిల్లలు కేంద్రీయ విద్యాలయంలో చదువుకుంటున్నారని, తల్లికి వందనం నగదు జమకాలేదని, మా అర్జీని పరిశీలించి తల్లికి వందనం పథకం మంజూరు చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ వారికి అర్జీ సమర్పించారు. 2)కొండాపురం మండలం ఏటూరు గ్రామానికి చెందిన దీపిక ఇప్పట్ల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి చదివేందుకు సీట్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కు పిజిఆర్ఎస్ లో అర్జీ సమర్పించారు. 3)ప్రొద్దుటూరు మండలం కల్లూరు గ్రామానికి చెందిన జయరాజు తమ ఇంటి ముందు డ్రైనేజీ కాలువలో మురుగునీరు తొలగించకపోవడంతో వ్యర్థాలు పేరుకుపోయాయని, అధికారులు తగు చర్యలు తీసుకొని మురుగు కాలువ వ్యర్థాలను తొలగించాలని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,ఎస్డీసీ వెంకటపతి, మెప్మా పీడీ కిరణ్ కుమార్,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### ధరల పట్టికను ప్రదర్శించని ప్రైవేట్ ల్యాబ్‌లు, ఆసుపత్రులపై

### తప్పక చర్యలు : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**కడప పెన్ పవర్ జూలై 14 :** జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు, క్లినిక్‌లు నిర్వహించుచున్న యాజమాన్యం వారు ధరల పట్టికను తెలుగులో మరియు ఇంగ్లీషులో అందరికీ కనిపించే విధముగా ప్రదర్శించవలయునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు గారు తెలియజేశారు. పరీక్షలు మరియు వైద్య సేవలకు సంబంధించిన ఫీజుల గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియచేసి, రోగులు కట్టిన డబ్బులకు రసీదులు తప్పనిసరిగా వారికి ఇవ్వవలయునని, రోగులకు సంబంధించిన రికార్డులను మెయింటెనెన్స్ చేయవలెనని తెలిపారు. ధరల పట్టికలో చూపించిన దాని కంటే ఎక్కువ రుసుము కట్టించుకున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు రావడం మరియు ఆసుపత్రులలో గాని ల్యాబ్ లలో గాని ధరల పట్టిక ప్రదర్శనలో లేనియెడల అటువంటి యాజమాన్యంపై APAPMCE Act ప్రకారము చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు గారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# చౌకబారు మాటలు కాదు

## నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి. అభివృద్ధి, సంక్షేమమే కూటమి ధ్యేయం... -పి గన్నవరం నియోజకవర్గ కో కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 14 :** నోరు ఉంది కదా అని నీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ప్రజల రాళ్లతో కొడతారని మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డికి మీకు మతిభ్రమించి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యేగా నీ నియోజకవర్గంలో ఎంత ఇసుక దోసావో, ఎంత తువ్వ, మట్టి అమ్ముకున్నావో భూ దందాలు చేసావో జిల్లా ప్రజలకు తెలియనిది కాదని మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డిపై పి.గన్నవరం నియోజక వర్గ కో కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ మండిపడ్డారు. రాష్ట్రం లో ఇసుక జేపీ ఇన్ ఫ్రా అనే సంస్థకే కట్టబెట్టి జగన్మోహన్ రెడ్డి అడ్డదారులో దోచుకున్నది నిజం కాదా, మా ప్రభుత్వం ఉచిత ఇసుక ఇస్తున్నది వాస్తవం కాదా, మా ఎమ్మెల్యే లు నెలనెలా రేషన్ డిపోల నుండి బియ్యం బస్తాల్లో తీసుకుంటున్నట్టు, డ్వాక్రా మహిళల నుండి డబ్బులు తీసుకున్నట్టు మాట్లాడుతున్నారు నీకు దమ్ము ధైర్యం ఉంటే నిరూపించు. చౌకబారు మాటలు మాట్లాడటం సరికాదన్నారు. . మీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల్లో ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వనాశనం చేస్తే మా ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తుంటే మీరు తట్టుకోలేక మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండపడ్డారు. 2019లో ఎన్నికల ముందు మీరు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిన మీరు, అమ్మ ఒడి ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఇస్తానని చెప్పారు ఒక్కరికి మాత్రమే ఇచ్చారని ఎద్దేవా చేసారు. కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇచ్చాం. 2వేలు ఉన్న పెన్షన్ ని 3వేలు చేస్తానని అధికారం లోనికి వచ్చిన మీరు ఐదు సంవత్సరాలు పట్టిందని. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 3వేలు పెన్షన్ 4వేలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నా మీ ప్రభుత్వం రైతులకు ధాన్యం డబ్బులు 1600 కోట్లు బకాయి పెట్టిపోతే మా ప్రభుత్వం చెల్లించిందన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటలు రైతులు ఖాతాలో డబ్బులు జమ చేసిమది మా ప్రజా ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో రహదారులను చెరువులగా తయారు చేసిన మీరు మా ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలల్లో గుంతలను పూడ్చి రోడ్లుగా తయారు చేసిన ప్రభుత్వం. హామీ ఇస్తే అమలు చేసే వరకు నిద్రపోని నాయకత్వం మా ఎన్డీఏ ప్రభుత్వం. నీ ప్రభుత్వంలో ఒక్క ఇండస్ట్రీ లేదు ఒక ఉద్యోగం ఇవ్వలేదు. ఆ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ పెట్టాం ఉద్యోగాలు ఇస్తున్నాము. మీ ప్రభుత్వంలో ఉన్న పరిశ్రమలే రాష్ట్రం వదిలి వెళ్ళిపోతే ఇప్పుడు రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి క్యూ కడుతున్నారు అంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వ పై ఉన్న నమ్మకం. జగన్మోహన్ రెడ్డి ఒక్క నీటిపారుదల ప్రాజెక్టు నైనా చేయగలిగాడా పోలవరం ప్రాజెక్టు ను నిలుపదల చేసారు మూడు రాజధానులు అన్నారు. ఆఖరికి 11 సీట్లు పరిమితం అయ్యారు. ఇంకా సిగ్గు లేకుండా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ ల గురించి మాట్లాడుతున్నారు. వాళ్ల కాళ్ల గోటి కి సరిపోతావా నువ్వు. ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడితే మంచిది. లేకుంటే ఈసారి ఆ 11 సీట్లు కూడా ఉండవని దాసరి మండిపడ్డారు.

# బీజేపీ చింతూరు మండల నూతన కమిటీ ఎన్నిక

## కట్ట ముత్తయ్య అధ్యక్షుడిగా ఎంపిక





**చింతూరు, పెన్ పవర్, జూలై 14 :** భారతీయ జనతా పార్టీ చింతూరు మండల కమిటీకి కొత్త నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. ఈ మేరకు బీజేపీ మండల సమావేశం స్థానికంగా అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. సీనియర్ గిరిజన నాయకుడు కట్ట ముత్తయ్యను మండల అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు టీవీఎస్ రమణారెడ్డి అధ్యక్షత వహించగా, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నిరంతరంగా అభివృద్ధి బాటలో సాగుతూ ప్రజల విశ్వాసాన్ని పొందుతోంది. మోదీ నాయకత్వం పట్ల ఆకర్షితులవుతున్న యువత బీజేపీలో చేరుతూ పార్టీని మండలాల్లో బలంగా నిలిపేలా పనిచేస్తున్నారు. బీజేపీ ఎదుగుదల చూసి ఓర్వలేని కొన్ని శక్తులు దుష్ప్రచారానికి పాల్పడుతున్నా, ప్రజలు నిజాన్ని అర్థం చేసుకుంటున్నారు అని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మూట మల్లేష్, నందికొండ సత్తిబాబు, జారి బుజ్జమ్మలను మండల ప్రధాన కార్యదర్శులుగా ఎంపిక చేయగా, మరో ముగ్గురిని ఉపాధ్యక్షులుగా నియమించారు. మొత్తంగా 16 మందితో కూడిన బీజేపీ చింతూరు మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీ వివరాలను రాష్ట్ర, జిల్లా పార్టీ కార్యాలయాలకు నివేదించనున్నట్లు పాయం వెంకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్యామల లక్ష్మణరావు, వంజం లక్ష్మణ్ రావు, గుంజ దేవయ్య, తాటి రాజ్ కుమార్, మడివి చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్ఓల శిక్షణా కార్యక్రమం విజయవంతం

## ఉత్తములుగా సేవలందించిన వారికి తహసీల్దార్ ప్రశంసాపత్రాలు





కాజులూరు, పెన్ పవర్, జూలై 14 : భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ఎ ేరకు బూత్ లెవెల్ అధికారుల (బీఎల్ఓలు) నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు రామచంద్ర పురం నియోజకవర్గంలోని కాజులూరు మండలంలో రెండో దఫా శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కాజులూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఈ శిక్షణా తరగతులు కొనసాగాయి.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి. రవీంద్రనాథ్ ఠాగూర్, కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు,డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి. వేగేశ్వరరావు, వీఆర్వోలు, మహిళా పోలీసులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు. బీఎల్ఓలకు శిక్షణలో ప్రధానంగా కొత్త ఓటర్ల నమోదు, మరణించిన ఓటర్ల తొలగింపు, తప్పుల సవరణ, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే, బూత్ స్థాయిలో ప్రజలకు సమాచారాన్ని ఎలా చేరవేయాలో, పారదర్శకత ఎలా కల్పించాలో కూడా వివరించారు. శిక్షణ అనంతరం నిర్వహించిన సామర్థ్య పరీక్షల్లో ఉత్తమంగా ప్రదర్శన కనబర్చిన బీఎల్ఓలను తహసీల్దార్ ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడంలో బీఎల్ఓల పాత్ర కీలకమని, వారి శ్రద్ధ, సేవ భావనపై ప్రశంసలు కురిపించారు.

# దళిత మహిళల సాగులో ఉన్న భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలి




**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 14 :** గత 20 సంవత్సరాలుగా దళిత మహిళల సాగులో ఉన్న భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు లిబరేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తూర్పు లక్ష్మీపురం గ్రామానికి చెందిన మహిళలు స్థానిక తహసిల్దార్ కార్యాలయం మెయిన్ గేటు వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. ధర్నా కార్యక్రమంలో సిపిఐ (ఎమ్ ఎల్ )లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున్ రావు మాట్లాడుతూ 2005 వ సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూములకు పట్టాలు ఇచ్చారు.

కానీ ఇప్పటి వరకు మహిళా రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వని కారణంగా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాల ద్వారా రైతులకు అందవలసిన లబ్ధి అందడం లేదని అన్నారు. 56 మంది దళిత మహిళలను లబ్ధిదారులుగా చేసి అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 40 ఎకరాల సాగు భూమిని ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు పాస్ పుస్తకాలు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలంటూ ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఎమ్మార్వో కార్యాలయం వద్ద దళితులతో నిరసన తెలియజేసి తాసిల్దార్కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సగరపు సుబ్బయ్య, బత్తిన మేరీ, ధారా మేరీ, తురాల అప్పలరాజు, గారా సత్యవతి, రాయి పాప, గడ్డం మానెమ్మ, వంగలపూడి సరస్వతి, బత్తెన కృష్ణ, కొప్పుల ఆనందరాజు, ఏగుపాటి చిన్ని, మసరుపాం చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# నాట్య ప్రదర్శనలో సిద్దార్థ పాఠశాల విద్యార్థినుల ప్రతిభ



**ఆలమూరు, పెన్ పవర్,జూలై14 :** ఆలమూరులోని శ్రీ సిద్ధార్థ పాఠశాల విద్యార్థినిలు నాట్య ప్రదర్శన, పోటీల్లో ప్రతిభ చూపారు. ఈనెల 10 నుండి 13వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగిన 36వ ఆలిండియా క్లాసికల్ అండ్ ఫోక్ డాన్స్ కాంపిటీషన్లో సినీ క్లాసికల్ డాన్స్ జూనియర్ విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థిని డి కావ్యశ్రీ మొదటి బహుమతిని మరియు క్లాసికల్ గ్రూప్ జూనియర్ విభాగంలో రెండవ బహుమతిని గెలిచింది. అలాగే నిడదవోలుకు చెందిన శ్రీ బ్రాహ్మరి కూచిపూడి నాట్య నిలయంవారు నిర్వహించిన నాట్య శిరోమణి నృత్యోత్సవం 2025 పోటీల్లో ఎనిమిదో తరగతి విద్యార్థినులు సిహెచ్ ప్రణీత, కె శరణ్య, ఏడవ తరగతి విద్యార్థినులు టి మణి శ్రీ, ఐ చైత్రిక అత్యుత్తమ ప్రతిభ చూపి ప్రశంసాపత్రాలను పొందారు. రాష్ట్ర, జిల్లాస్థాయిలో వివిధ సంస్థలు నిర్వహించిన పోటీల్లో బహుమతులు గెలుచుకున్న విద్యార్థినులను సోమవారం పాఠశాల డైరెక్టర్ ముల్లారావు అభినందించారు. భవిష్యత్తులో సైతం ఉత్తమమైన ప్రతిభ కనపరిచి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గుణశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# భార్యను చంపి పరారీలో ఉన్న భర్త అరెస్ట్...




**అడ్డతీగల, పెన్ పవర్, జూలై14 :** అడ్డతీగల మండలం వంగలమడుగు గ్రామంలో ఈనెల 9 వ తేదీన భార్యను చంపిన కేసులో, భర్త మడకం. జోగి దొర49 ను సోమవారం అడ్డతీగల సీఐ బి.నరసింహమూర్తి ,దుశ్చర్తి ఎస్సై ఎస్ .వెంకయ్య వారి సిబ్బంది ఆధ్వర్యంలో ముందస్తు సమాచారం మేరకు వేటమామిడి జంక్షన్లో అదుపులోకి తీసుకున్నామని అడ్డతీగల సీఐ బి. నరసింహమూర్తి తెలిపారు. వంగలమడుగు గ్రామ శివారుతన పొలంలో ఉన్న మకాం వద్ద తన భార్యను చంపితే ఎవరికీ అనుమానం రాదని, జోగి దొర పథకం ప్రకారం సుమారు రాత్రి 9 గంటల సమయంలో భార్యతో గొడవ పెట్టుకుని చంపాలన్న ఉద్దేశంతో కర్రతో కొట్టి ,కత్తితో తలపై నరికి బలమైన రక్తపు గాయాలు చేసి చనిపోయిన అనంతరం, భార్య శవాన్ని మంచం మీద పడుకోబెట్టి ఆ రాత్రి అదే ఇంట్లో నిద్రపోయి, మరుసటి రోజున పరారయ్యాడని సీఐ తెలిపారు .దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా, వేటమామిడి జంక్షన్లో అరెస్టు చేయడం జరిగిందని ,ముద్దాయి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నామని, ముద్దాయిని కోర్టు ముందు రిమాండ్ నిమిత్తం హాజరు పరచడం జరుగుతుందని ,అడ్డతీగల సీఐ బి. నరసింహమూర్తి తెలిపారు.

# నెల్లిపాకలో సుపరి పరిపాలన తొలి అడుగు




**ఎటపాక, పెన్ పవర్,జూలై 14 :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో సోమవారం ఇంటింటికి సుపరి పరిపాలన తొలి అడుగు కరపత్రలు అందజేసే కార్యక్రమాన్ని ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకులు నలజాల. శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తూ ప్రజల క్షేమమే సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్నారని ఇందులో భాగంగానే సుపరిపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి గ్రామంలో ఉన్నటువంటి గడపగడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకుంటూ ఇంటింటికి కరపత్రాలను పంచి పెట్టారు, కరపత్రాల పంచుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, సమస్యలను అడిగి తెలుసుకున్న నాయకులు వెంటనే పరిష్కారం అయ్యే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ... మంచి పాలన అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల ఇంటికే సంక్షేమం పథకాలు అందే విధంగా సుపరి పరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మొదలు పెట్టాడని ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలు అందాలని, ప్రజల భవిష్యత్తులో తీర్చిదిద్దే మార్గంలో విప్లవాత్మకంగా మార్పులు తీసుకువచ్చాడని, ప్రతి ఇంటికి శాశ్వత భద్రత అభివృద్ధి ఉపాధి ఆరోగ్యం విద్య వంటి రంగాలలో పూర్తిస్థాయి మద్దతు ఇచ్చే విధంగా ఈ ఆరు పథకాలను రూపొందించినట్లు వివరించారు, సూపర్ సిక్స్ పదకాల ద్వారా చంద్రబాబు నాయుడు ప్రతి కుటుంబ భద్రతకు ఒక శాశ్వతమైన హామీ ఇస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పుట్టి. రమేష్ బాబు, నెల్లిపాక గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డి .రామకృష్ణ నాయుడు, బూత్ కమిటీల ఇన్చార్జ్ ఏలూరి. రవీంద్రనాథ్ ఠాగూర్, ఐ టి డి పి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని .శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# పోలీసు వ్యవస్థ పై వార్నింగ్ ఇవ్వడం తగదు



**అల్లవరం పెన్ పవర్ జూలై 14 :** మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ నిన్న అమలాపరం లో జరిగిన పార్టీ సమావేశంలో అల్లవరం మండలం గుడ్డివాని చింత గోసంగి వారి పేటలో వారం రోజులు క్రితం ఒక ఇంటిమీదకు కొందరు ఆకాతాయిలు మద్యం మత్తులో చేతబడులు చేస్తున్నాడనే అనుమానంతో రాత్రి సమయంలో దాడి చేసి ఇంటిలోనికి చొరబడి దౌర్జన్యం చేసి ఇంటి బైట ఉన్నా మోటార్ బైక్ కు నిప్పు పెట్టి నానా బిబత్యం చేసి ,అ చుట్టూ ఉన్న ప్రజలను రాత్రి సమయంలో భయభ్రాంతులకు గురి చేసిన సంఘటన బాధితుల పిర్యాదు మేరకు అల్లవరం పోలీస్ వారు కేసు నమోదు చేసిన విషయన్ని , అదేమీ పెద్ద నేరం కాదని ఆ నేరాన్ని ప్రోత్సాహిస్తూ దానికి రాజకీయ రంగు పులిమి ఒక నిజాయితీ పరుడైన పోలీస్ అధికారి సి. ఐ. ప్రశాంత్ కుమార్ పై బురద జల్లి పోలీస్ వ్యవస్థనే కించపరిచే విధంగా వార్నింగ్ ఇవ్వడం సీనియర్ నాయకులు విశ్వరూప్ తగదు అని అన్నారు. సి. ఐ ప్రశాంత్ ,గత పదేళ్లుగా అమలాపురం నియోజకవర్గం నలుమూలల విధి నిర్వహణలో నిశ్వార్ధంగా లా అండ్ అడర్ కంట్రోల్ చెయ్యడంలో చుట్టూ నాలుగు మండలాల ప్రజలు నుండి మంచి నమ్మకాన్ని గుర్తింపును తెచ్చుకొన్నారు, అలాంటి వ్యక్తిని తన వ్యక్తి గత ద్వేషంతో రాజకీయాలు ఆపాదించి ,ఈ విధంగా అవ్వకులు చవ్వకులు మాటాడుతూ సి.ఐ పై దాడి చెయ్యడం మాజీ మంత్రి కి మంచిది కాదు, అయినవిల్లి మండలంలో హత్య రాజకీయాలు చేసింది ఆయన కాదని ,ఉప్పలగుప్తం మండలంలో ఆత్మహత్యకు ప్రేరేపించే హత్య రాజకీయలు చేసింది ఆయన కాదని, అల్లవరం మండలంలో రాత్రి సమయాల్లో ఇళ్లపై దాడికి సమూహాన్ని పంపి నిప్పు పెట్టించింది ఆయన కాదు, మరి అధికారం వస్తే ఏ నేరం మోపి ఆయన్ని విఆర్కి. పంపిస్తారోచెప్పుంటే బాగుండును,అయినవిల్లి, ఉప్పలగుప్తం, అల్లవరం,మూడు మండలాల్లో ఏ ఇంటి సభ్యులు హత్య రాజకీయం చేసారో ఏ పార్టీ సభ్యులు ఆత్మ హత్యకు ప్రేరేపించి హత్య చేసారో ,ఏ పార్టీ సభ్యులు సమూహంగా రాత్రి సమయంలో ఇంటి పై దాడి చేసి దౌర్జన్యం చేసి నిప్పు అంటించారో చుట్టూ ఉన్నా సమాజం గమనిస్తుందనేది గ్రహించుకోవాలి. అంబెద్కర్ జిల్లా విషయంలో తలెత్తిన వివాదం తన స్వంత ఇంటికి నిప్పు పెట్టినప్పుడు ఇదే పోలీస్ అధికారి నేరస్తులను అరెస్ట్ చేసి చుక్కలు చూపించి కటాకటలు వెనక్కి నెట్టాడు అప్పుడు మంచోడైయ్యాడు అలాంటి నేరమే ఇతరులు పట్ల జరిగినప్పుడు అరెస్ట్ చేస్తే తప్పుగా అనిపించడం చెడ్డోడుగా చిత్రికరించడం సిగ్గుచేటు, ఒక 20 ఏళ్ళ సీనియర్ రాజకీయ నాయకుడు మాజీ ఎమ్ఎల్ఏ. మాజీ మంత్రి అయి ఉండి , ఇలా తన వ్యక్తి గత ద్వేషంతో రాజకీయ రంగు పులిమి కక్ష తీర్చుకోవాలనుకోవటం దిగజారుడు రాజకీయం, నిబద్ధతతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న మంచి పోలీస్ అధికారిపై ద్వేషం వెళ్ళబుచ్చుడం మంచి పద్ధతి కాదు నేరాలు చేయొద్దని మోసాలు చేయొద్దని దాడులు హత్యలు. హత్యచారాలు రౌడీయిజాలు చేయొద్దని సొంత పార్టీ నాయకులు కార్యకర్తలకు చెప్పుకోవడం పోయి నేరాలను నేరస్తులను ప్రోత్సాహించడం పులివెందుల పేక్షన్ రాజకీయలని,వాటిని డా.బి.ఆర్.అంబెద్కర్ కోనసీమ జిల్లాలో అవలంభించాలనుకోవడం దూర్మార్గమని, కోనసీమ చుట్టూ కొన్ని లక్షలు మంది దళితులు ఎంతో పోరాడి సాధించుకున్న అంబెద్కర్ జిల్లాలో తప్పుడు రాజకీయాలు చేసి అంబెద్కర్ పేరుకు కోనసీమ ప్రాంతానికి కలంకం తేవద్దని ఇలాంటి కుట్ర పూరిత రాజకీయాలు చేయొద్దని విజ్ఞప్తి చేస్తూ, తప్పును తప్పు గానే కండించాలి కానీ అమాయక యూవతను బానిసలుగా చేసుకొని వ్యక్తి గత పార్టీ ప్రయోజనాలుకు వాడుకునే ఉద్దేశంతో రాజకీయం చెయ్యడం సబబు కాదని చట్టం తన పని తాను చేసుకునే విధంగా చేతనైతే ప్రోత్సాహించాలి,లేదా మౌనంగా ఉండాలి, బాధ్యత గల పోలీస్ అధికారులు పై ఏదో మనస్సులో పెట్టుకుని అక్కస్సు వెళ్ళ గాక్కటం మంచిది కాదని మా ఇంటిపై రాత్రి సమయంలో దాడికి పాల్పడి దౌర్జన్యం చేసి నిప్పు పెట్టిన ముద్దయిలకు కొమ్ముకాయటం,మీరు నేరస్తులకు ప్రోత్సాహించడం సిగ్గుచేటు మీ ఇంట్లో ఉండే వాళ్ళు మీ వెంట ఉండే వాళ్ళు నేరస్తులని,మీరు నేరస్తులకు నాయకుడని ,మీ పార్టీ నేరస్తుల పార్టీ అని ,మీరు చేసే నేరాలు ప్రజలు గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా గ్రహించి మిలో మార్పు రాకపోతే రాబోయే రోజుల్లో సరైన సమాధానం చెపుతామని బాధితులన్నారు. ఈ కార్యక్రమంలో నూకపెయ్యి సత్యనారాయణ,నూకపెయ్యి రాంబాబు,బి ఎస్ పి నాయకులు వడ్డీ వీరస్వామి,జిత్తుక సత్యనారాయణ, బి కె సి పార్టీ నాయకులు శెట్టి బత్తుల తులసి రావు, రొక్కల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 'గోడ' దూకిన సీఎం.. ఆ రాష్ట్రంలో హీటెక్కిన అమరుల సంస్మరణ రాజకీయం



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత దేశంలోని మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఆ రాష్ట్రం చాలా భిన్నం.. అసలు అక్కడ ప్రజలకు ఆధార్ కార్డు ఉండదు.. ఏమాత్రం పరిస్థితులు ఉద్రిక్తంగా మారినా ఆంక్షలు అమల్లోకి వచ్చేస్తాయి.. ఇలాంటి రాష్ట్రంలో గత ఏడాది ఎన్నికలు జరిగాయి.. కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్న పార్టీ విజయం సాధించి.. అధికారం చేపట్టింది.కశ్మీర్ లో రాజకీయం వేడెక్కింది. ఫలితంగా మళ్లీ వార్తల్లో నిలిచింది. ఆ రాష్ట్ర అమరవీరుల దినోత్సవం సాక్షిగా రగడ మొదలైంది. ఈ దినోత్సవం పాటించకుండా అధికార, ప్రతిపక్ష నేతలపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆంక్షలు విధించడం వివాదానికి దారితీస్తోంది. ఈ మేరకు హౌస్ అరెస్టులు, ఆంక్షలు విధించడాన్ని కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇప్పటికే ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తీరు సిగ్గుచేటని కూడా మండిపడ్డారు.బ్రిటిష్ పాలనలో ఉండగా.. 1931 జూలై 13న అప్పటి కశ్మీర్ రాజు హరిసింగ్ కు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న వారిపై బ్రిటిష్ సైనికులు కాల్పులు జరిపారు. ఇందులో 21 మంది చనిపోయారు. వీరి సంస్మరణను ఒమర్.. మరో జలియన్ వాలాబాగ్ గా అభివర్ణించారు. ముస్లింలు అయినందుకే వారిని విలన్ లుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. అలాంటివారి సమాధులను సందర్శించే అవకాశం ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టారు.కశ్మీర్ అమరవీరుల దినోత్సవం పాటించకుండా.. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా యంత్రాంగం పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలను హౌస్ అరెస్టు చేయించింది. ప్రతిపక్ష నేతలను కూడా అనుమతించలేదు. జూలై 13న ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని ఆదేశాలిచ్చారు. రాజధాని శ్రీనగర్ లోని పలు ప్రాంతాల్లో ఆంక్షలు విధించారు. మజార్-ఎ-షుహాదా (అమరుల శ్మశానవాటిక)కు వెళ్లేందుకు అనుమతి నిరాకరించింది. తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.దీనిని ఉల్లంఘిస్తూ.. సీఎం ఒమర్ అబ్దుల్లా.. మజార్-ఎషుహాదా (అమరుల శ్మశాన వాటిక) గోడను దూకారు. ఆయన ప్రార్థనలు చేయడానికి వెళ్తుండగా భద్రతా దళాలు అడ్డుకున్నాయి. దీంతో సీఎం స్వయంగా మజార్-ఎ-షుహాదా గోడ ఎక్కి లోపలకు దూకారు. అమరవీరులకు నివాళి అర్పిస్తూ ప్రార్థనలు చేశారు. ఈ మేరకు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ట్రోల్స్ చిక్కుల్లో పవన్ కల్యాణ్ ..!



**హైదరాబాద్ పెన్ పవర్:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో ట్రోల్స్ ను ఎదుర్కొంటున్నారు. ఆయన చేస్తున్న ప్రసంగాలు, తీవ్ర విమర్శలు వంటివి నెటిజన్లకు ఆటపట్టుగా మారాయని చెప్పాలి. ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్క రకంగా మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్ వ్యవహార శైలి నిజానికి.. జనసేన నాయకులకు కూడా మింగుడు పడడం లేదనే చెప్పాలి. ఏదైనా ఒక విషయంపై మాట్లాడాల్సి వచ్చినప్పుడు చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. అదేవిధంగా గతంలో మాట్లాడిన మాటకు ప్రస్తుతం మాట్లాడే మాటకు మధ్య పొంతన ఉండేలా చూసుకోవాలి.కానీ, ఈ విషయంలో పవన్ కళ్యాణ్ చాలా సందర్భాల్లో దారి తప్పుతున్నారనేది నెటిజన్లు చేస్తున్న ట్రోల్స్ ను బట్టి స్పష్టంగా తెలుస్తోంది. గతంలో హిందీ భాష పై తీవ్ర విమర్శలు గుప్పించిన పవన్ ఇటీవల కాలంలో మాత్రం హిందీని ప్రశంసిస్తున్నారు. బిజెపిని భారతీయ జనతా పార్టీ కాదని అది హిందీ జనతా పార్టీ అని పేర్కొన్న పవన్ కళ్యాణ్ గత ఎన్నికల సమయంలో బిజెపితో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లారు. దీనిపై అప్పట్లోనే ట్రోల్స్ వచ్చాయి. ఇక ఇటీవల కాలంలో హిందీని ఆయన పూర్తిగా భుజాల మీద ఎక్కించుకున్న పరిస్థితి ఉంది.

బిజెపి నాయకుల కంటే ఎక్కువగా కూడా పవన్ కళ్యాణ్ హిందీ ప్రచారం చేస్తున్నారనే మాట సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తోంది. హిందీని ఒకప్పుడు విమర్శించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు హిందీ నేర్చుకుంటే తప్పేముంది.. దీనివల్ల మనకి కమ్యూనికేషన్ పెరుగుతుందని చెప్పుకొస్తున్నారు. త్రిభాషా సూత్రాన్ని సమర్థిస్తున్నారు. ఒకప్పుడు ఇదే పవన్ కళ్యాణ్ త్రిభాషా సూత్రాన్ని తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. విమర్శించారు. బీజేపీ నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు కూడా గుర్తించారు.కానీ.. ఇప్పుడాయన దాన్ని సమర్థిస్తున్నారు. ఇక, సనాతన ధర్మం విషయానికి వస్తే ఈ విషయంలో కూడా పవన్ కళ్యాణ్ విమర్శలు పాలయ్యారు. ఒకప్పుడు తనకు మతం లేదని కులం లేదని తాను సిద్ధాంతాలకు మాత్రమే విలువ ఇస్తానని చెప్పారు. ఈ క్రమంలోనే చేగువేరా.. లెనిన్ వంటి వారిని తనకు ఆదర్శంగా చెప్పుకొచ్చారు. అంతేకాదు తన ఇంట్లో తల్లి మాత్రమే పూజలు చేస్తారని తన తండ్రి సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ఉంటారని ఆయన పలు సందర్భాల్లో 2014-19 చెప్పుకొచ్చారు.కానీ, తిరుపతి లడ్డు విషయంలో కావచ్చు తిరుపతిలో జరిగిన తొక్కిసలాట అంశంలో కావచ్చు ఆయన పూర్తిగా సనాతన ధర్మానికి మద్దతిస్తూ కాషాయ వస్త్రాలు ధరించి ఏకంగా దీక్ష కూడా చేశారు. ఈ పరిణామం కూడా పవన్ కళ్యాణ్‌ను ట్రోల్స్‌కు గురయ్యేలా చేసింది. ఇక మరో ముఖ్య విషయం.. తను పుట్టి పెరిగిన ప్రాంతానికి సంబంధించి ఒక్కొక్క వేదికపై ఒక్కొక్క రకంగా చేస్తున్న వ్యాఖ్యలు కూడా నటిజెన్లకు ఆటవిడుపుగా మారింది. ఎక్కడికి వెళ్తే అక్కడ ఆయన నేనిక్కడ పుడితే బాగుండేది అని వ్యాఖ్యానించడం.. గతంలో తను కర్నూల్ లో పెరిగానని, నెల్లూరులో పుట్టానని, పాలకొల్లులో చదివానని ఇట్లా రకరకాలుగా ఒక సంబంధం లేనటువంటి వ్యాఖ్యలు చేయడం పట్ల నెటిజన్లు పదేపదే ట్రోల్స్ చేస్తున్నారు.%--%సరే దీనివల్ల ఏం జరుగుతుంది? ఏదో మా నాయకుడు ఇలా అన్నంత మాత్రాన మాకు ఒరిగేది ఏంటి%--% అని కొంతమంది జనసేన నాయకులు అనుకుంటే అనుకుని ఉండొచ్చు. కానీ, ఒక కీలక పార్టీకి అధినేతగా ఉన్న వ్యక్తి, పదేపదే ఇలా ట్రోల్స్‌కు గురి అయితే రేపు ప్రజల్లో ఆయన పట్ల వ్యతిరేక భావన పెరిగే అవకాశం ఉంటుందన్నది పరిశీలకుల అంచనా. కాబట్టి, భవిష్యత్తులో మాట్లాడేటప్పుడు గానీ, ప్రసంగాలు చేసేటప్పుడు గాని ఒకటికి రెండుసార్లు ఆలోచించుకుని అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. ఒక పార్టీ అధినేతగా పవన్ కు ఇది చాలా ముఖ్యమైనది పరిశీలకుల భావన.

# విలక్షణ నటనకు పెట్టని కోట!



**హైదరాబాద్ పెన్ పవర్:** వెండితెరపై విలక్షణమైన నటనని ప్రదర్శించే నటులు చాలా అరుదు. ఒక్కో నటుడికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. అయితే నటనకు పెట్టని కోటగా పేరు తెచ్చుకున్న కోట శ్రీనివాసరావు మాత్రం ఇందుకు భిన్నం. ఎందుకంటే కమెడియన్‌గా నవ్వులు పూయించగలడు..అదే టైమ్‌లో కర్కశమైన విలనిజాన్ని ఒలికించగలడు..తండ్రిగా, తాతగా తనదైన మార్కు నటనతో ఆకట్టుకోగలడు. కంటతడి పెట్టించగలడు. హలో బ్రదర్‌లో తన సహాయకుడిని టార్చర్ చేసే పాత్రలో కనిపించినా చివరికి కంటతడి పెట్టించారు.

**మండలాదీశుడు - తో వివాదాల్లోకి...**

గణేష్%-%లో విలనిజానికి సరికొత్త భాష్యం చెప్పి ఔరా అనిపించారు. %-%మండలాదీశుడు%-%లో కోట చేసిన పాత్ర ఆయన నట ప్రస్థాన్ని మరో మలుపు తిప్పింది. కెరీర్ ప్రారంభంలో ఇలాంటి సాహసోపేతమైన పాత్రలో కోట కనిపించడం చర్చనీయాంశం అయింది. ఆయనకున్న గట్స్‌కు ఈ క్యారెక్టర్ నిదర్శనంగా నిలిచి అందరిని ఆశ్చర్యపరిచింది. ఇది నందమూరి తారాక రామారావు పారడీ సినిమా. ఇందులో ఎన్టీఆర్ క్యారెక్టర్‌ని పోలిన పాత్రలో కోట నటించి తనదైన మార్కు నటనతో షాక్ ఇచ్చారు.

ఈ సినిమా వచ్చే నాటికి లెజెండరీ నటుడు, స్వర్గీయ ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. అలాంటి సందర్భంలో కోట ఆయన క్యారెక్టర్‌ని పోట్రే చేయడం అంటే మామూలు విషయం కాదు. ఓ కొత్త నటుడు ఎన్టీఆర్ క్యారెక్టర్‌ని చేయాలంటే చాలా గట్స్ ఉండాలి. అందులోనూ ఎన్టీఆర్‌ని నెగెటివ్‌గా చూపించే క్యారెక్టర్. రేపు దీని వల్ల తన కెరీర్ ఏమౌతుందో తెలియదు. ఇది తెలిసి కూడా కోట -మండలాదీశుడు - లో నటించడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. కోట ఈ క్యారెక్టర్‌ని తెలిసి చేశారో తెలియక చేశారో తెలియదు కానీ చాలా బ్రిలియంట్‌గా ఆ పాత్రకు ప్రాణం పోశారు.

అయితే ఈ సినిమాలో నటించడం వల్ల అప్పట్లో కోట శ్రీనివాసరావు కెరీర్ పరంగా ఎన్నోఇబ్బందుల్ని ఎదుర్కొన్నారు. లెజెండరీ నటుడు ఎన్టీఆర్ హార్డ్ కోర్ ఫ్యాన్స్ కారణంగా కోటకు అవకాశాలు రావడం గగనంగా మారింది. ఎంతగా అంటే అభిమానులు కోటకు చుక్కలు చూపించేంత. ఒక సందర్భంలో విజయవాడ రైల్వే స్టేషన్‌లో రైలు కోసం ఎదురు చూస్తున్న క్రమంలో ఎన్టీఆర్ అభిమానుల ఆగ్రహం ఎలా ఉంటుందో కోటకు తెలిసి వచ్చింది. అయితే అలా తనని ద్వేషించిన విజయవాడలోనే కోట ఎమ్మెల్యేగా గెలవడం విశేషం. ఒకానొక సందర్భంలో %-%మండలాదీశుడు%-% కారణంగా తాను ఎలాంటి ఇబ్బందుల్ని ఎదుర్కొన్నాడో తన సన్నిహితులు, ఫ్రెండ్స్ దగ్గర కోట బయటపడ్డారట. చాలా విపత్కర పరిస్థితుల్ని ఫేస్ చేశానని వాపోయారట. ఇంతగా ఎన్టీఆర్ అభిమానుల నుంచి ఇబ్బందుల్ని ఎదుర్కొన్న కోటకు అన్నగారి నుంచి మాత్రం ప్రశంసలు దక్కాయట. ఒకానొక సందర్భంలో కోట .. ఎన్టీఆర్‌ను కలిశారట. ఆ సందర్భంగా ఆయన అన్నమాటలు కోట ఎలాంటి నటుడో ప్రపంచానికి తెలిసింది. నువ్వు అద్భుతమైన నటుడివని నేను విన్నాను%-% అని ఎన్టీఆర్ అన్నారట. ఆ మాటలు విన్న కోట వెంటనే కిందికి వంగి ఎన్టీఆర్ కాళ్లకు వినయంగ నస్కరించారట.

**బహుముఖ ప్రజ్ఞాశాలి...**

నటనకు పెట్టని కోటగా పేరు తెచ్చుకున్న కోట ఓ బహుముఖ ప్రజ్ఞాశాలి. ఎంచుకున్న ప్రతిపాత్రలోనూ తనదైన ముద్ర వేస్తూ ప్రత్యకతను చాటుకుంటూ ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్నారు. ప్రతిఘటన, గాయం, గణేష్ వంటి సినిమాల్లో తెలంగాణ యాసలో ఆయన పలికించిన విలనీ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. శత్రువు, సర్కార్ వంటి సినిమాల్లో తనదైన విలక్షణమైన విలనీని ప్రదర్శించి ఇలాంటి పాత్రలు కోటకే సాధ్యం అనిపించారు.

విలనిజాన్ని ఏ స్థాయిలో పండించారో కామెడీని కూడా అదే స్థాయిలో పండించి ఇలా భిన్నమైన క్యారెక్టర్లకు పెట్టని కోట అనిపించుకున్నారు. కామెడీ క్యారెక్టర్లలో హలో బ్రదర్, మనీ, అహనా పెళ్లంటా, గోవిందా గోవిందా వంటి సినిమాల్లో కనిపించి అలరించారు. డార్క్ కామెడీ, స్లాప్‌స్టిక్ కామెడీ రోల్స్‌తో ఫ్రెష్ కామెడీని అందించారు. కోట రెగ్యులర్ క్యారెక్టర్లకు భిన్నంగా అతడు, ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, రేపటి పౌరులు, అనగనగ ఒకరోజు వంటి తదితర సినిమాల్లో కనిపించారు. విలన్ పాత్రల నుంచి కామెడీకి, కామెడీ నుంచి సెటైరికల్, సెంటిమెంట్ క్యారెక్టర్లకు ..ఇలా విభిన్నతను చూపించి నటుడిగా ఎవరూ చేయలేని పాత్రల్లో కనిపించి అందరు అవాక్కయ్యేలా చేశారు. ఏ పాత్ర చేసినా అది చిన్నదా పెద్దదా అని కాకుండా దానికి తాను ఎంత వరకు న్యాయం చేశాననే కోణంలో ఆలోంచేవారే కానీ ఏనాడూ చిన్న క్యారెక్టర్ అని ఫీలవలేదు.

**కోట నాన్ లోకల్ నినాదం..**

కోటకు చాటున మాట్లాడటం తెలియదు. ఏది మాట్లాడినా స్ట్రెయిట్ ఫార్వర్డ్‌గానే మాట్లాడే తత్వం కోట సొంతం. సొంత భాషకు చెందిన నటీనటులని పక్కన పెట్టి పరభాషా నటులకు అవకాశాలు పెరుగుతున్న క్రమంలో కోట తన గళాన్ని బలంగా వినిపించారు. ఏ వేదిక లభించినా మన వాళ్లని చులకనగా చూస్తున్నారని, మన వాళ్లని పక్కన పెట్టి ప్రామ్టింగ్ ఇస్తూ భాష తెలియని వాళ్లకు అవకాశాలు ఇస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలని ఓపెన్‌గా నిలదీసిన తత్వం కోటది. ఏ భాషలోకి వెళ్లిన స్థానికులకే పెద్ద పీట వేస్తున్నారని, కానీ మన వాళ్లు మాత్రం ఇతర భాషల నటీనటులకు, టెక్నీషియన్‌లకు అవకాశాలు ఇస్తున్నారని నిలదీశారు. భాష రాని వాళ్లకు ఎందుకు అవకాశాలు ఇస్తున్నారని, దాని వల్ల మన వాళ్లు అవకాశాలు కోల్పోతున్నారని ధ్వజమెత్తారు. దీంతో కోట నాన్ లోకల్ నినాదం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. అయితే కోట మాత్రం తమిళం, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో కీలక పాత్రల్లో నటించి అక్కడ కూడా మంచి పేరు తెచ్చుకోవడం విశేషం.

**విమర్శలు ఎదుర్కొన్న చోటే...**

మండలాదీశుడు%-% సినిమా కోటకు ఒక దశలో నైట్ మేర్‌గా మారింది. ఇందులో స్వర్గీయ నందమూరి తారక రామారావు పాత్రలో కనిపించి ఆశ్చర్యపరిచారు. ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న సమయంలోనే ఆయనని నెగెటివ్‌గా పోట్రే చేస్తూ ఈ మూవీ చేశారు. అలా ఆ నెగెటివ్ క్యారెక్టర్‌లో భీమ్ రావుగా కోట నటించారు. బ్రతికున్న వ్యక్తి క్యారెక్టర్ కదా హిట్ అయితే మంచి పేరొస్తుందని నటించారట. అదే ఆయనకు తీవ్ర ఇబ్బందుల్ని తెచ్చి పెట్టింది. ఏడాది పాటు సినిమాలు లభించక తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొన్నారు. విజయవాడలో %-%మండలాదీశుడు%-%లో నటించిన కారణంగా అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. పెద్ద సంఖ్యలో విజయవాడ రైల్వే స్టేషన్‌లో గుమిగూడిన ఎన్టీఆర్ అభిమానుల ఆగ్రహాన్ని కోట రుచి చూడాల్సి వచ్చిందట. అయితే విమర్శలు, చీత్కారాలు ఎదుర్కొన్న చోటే కోట ఎమ్మెల్యేగా గెలిసి అందరిని ఆశ్చర్యపరిచారు. భారతీయ జనతా పార్టీ తరుపున విజయవాడ వెస్ట్ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తరువాత రాజకీయాల్లో ఎక్కువ కాలం కొనసాగలేక సినిమాలకే పరిమితమయ్యారు.

**దేవుడు అన్నీ ఇచ్చాడు కానీ...**

నటుడిగా కోట ఎన్నో మైలురాళ్లని అధిరోహించారు కానీ బ్రతుకు సాగరంలో మాత్రం వెనబడిపోయారు. భార్య రుక్మినికి 1973లో డెలివరీ అయినప్పుడు ఆమె తల్లి మరణించారట. ఆ షాక్ కారణంగా తను 30 ఏళ్ల పాటు తనని గుర్తు పట్టలేదని, మానసిక కుంగుబాటుకు గురైందని ఓ సందర్భంలో కోట చెప్పారు. ఓ ప్రమాదంలో కూతురు కాలు కోల్పోయింది. ఆ తరువాత పెళ్లి కుదిరి సంతోషంగా ఉన్న సందర్భంలోనే ఆయన తనయుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం కోటను మానసికంగా కృంగదీసింది.

ఈ విషాదాల గురించి కోట ఓ సందర్భంలో ఇలా చెప్పుకొచ్చారు. దేవుడు నాకు అన్నీ ఇచ్చాడు. ఫేమ్‌ని, డబ్బుని అందించాడు. అయితే నా మానసిక ప్రశాంతతను మాత్రం తీసుకుపోయాడు. నా కొడుకుని తీసుకుపోయాడు. నా కూతురుని అవిటి దాన్ని చేసి ఎంతో శోకాన్నిచ్చాడు. ఈ సందర్భంగా ఆ దేవుడిని ఒక్కటే ప్రార్థిస్తున్నా.. వచ్చే జన్మలో అయినా నాకు ప్రశాంతమైన వ్యక్తిగత జీవితాన్ని అందించమని%-% అన్నారు.

# పుంగనూరు తమ్ముళ్ల అసంతృప్తి.. ఏం జరుగుతోంది ..!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని కీలకమైన నియోజకవర్గం పుంగనూరు. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి పార్టీలకు ప్రజలు అనుకూలంగా ఓటు వేసినా పుంగనూరు నియోజకవర్గంలో మాత్రం వైసిపి విజయం దక్కించుకుంది. మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు నియోజకవర్గంలో మరోసారి వరుస విజయాలు దక్కించుకున్నారు. నిజానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నియోజకవర్గాలకు పుంగనూరు నియోజకవర్గానికి భిన్నమైన వాతావరణం ఉంది. గడిచిన ఎన్నికల్లో రామచంద్రారెడ్డి పేరుతో దాదాపు నలుగురి నుంచి ఐదుగురు వరకు పోటీలు చేశారు. అంటే ఒక రకంగా రామచంద్రారెడ్డిని ఓడించాలన్నది అన్ని పార్టీల ధ్యేయం. అయినప్పటికీ ఆయన విజయం సాధించారంటే ప్రజల్లో ఆయనకు ఉన్నటువంటి బలం కావచ్చు, లేదా ఎన్నికల మేనేజ్మెంట్ పై ఆయనకు ఉన్న పట్టు కావచ్చు. ఏదైనా కూడా పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి మరోసారి విజయం సాధించారు. కానీ ఆయన విజయం ఎలా ఉన్నా.. పెద్దిరెడ్డి వ్యవహారంపై మాత్రం టిడిపి నాయకులు అంతర్గతంగా ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు.

వైసీపీ అధికారంలో ఉండగా పుంగనూరులో టిడిపి జెండా కనిపించడానికి వీల్లేదు అన్నట్టుగా పెద్దిరెడ్డి వ్యవహరించాలని, కనీసం కార్యక్రమాలు చేసుకునేందుకు కూడా అనుమతులు ఇవ్వలేదని, టిడిపి జెండా కనిపిస్తే చాలు జైలుకే అన్నట్టుగా పోలీసులు సైతం తమపై ఉక్కు పాదం మోపారని చెబుతున్నా రు. అటువంటి నియోజకవర్గంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉన్నా.. కూడా ప్రశాంతంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వర్గీయులు అనుచరులు కార్యకలాపాలు నిర్వహించుకుంటున్నారు అన్నది టిడిపి నాయకులు అంతర్గత సంభాషణలో చేస్తున్న వ్యాఖ్యలు.ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడాన్ని వారు తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఉన్నట్టుండి పెద్దిరెడ్డిని అరెస్టు చేయమని గాని పెద్దిరెడ్డిపై లేనిపోని కేసులు పెట్టమని కోరడం కానీ వారి విధానం కాదు. కానీ తమను ఇబ్బంది పెట్టిన పెద్దిరెడ్డి వర్గీయులు ప్రశాంతంగా కార్యక్రమాలు చేసుకుంటుంటే కూటమి ప్రభుత్వం నాయకులు చోద్యం చూస్తున్నారనేది వారి వాదన. నిజానికి పుంగనూరులో ఒకప్పుడు టిడిపి కార్యక్రమాలు గాని టిడిపి జెండా ఎగరడం కానీ లేదనేది వారు మరోసారి గుర్తు చేస్తున్నారు. పుంగనూరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరాలి అంటే ప్రాణాలు పోయే పరిస్థితిని కూడా ఎదిరించి గత ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేశామని చెబుతున్నారు. ఇప్పుడైనా పార్టీ బలోపేతం కావాలంటే పార్టీ పుంజుకోవాలంటే పెద్దిరెడ్డిని సైలెంట్ చేసే కార్యక్రమాలకు తెరతీయాలని వారు సూచిస్తున్నారు. ఇలాగే వదిలేస్తే పుంగనూరులో టిడిపి ఎప్పటికీ బలపడటం అనేది కష్టం అని చెబుతున్నారు. ఇదే విషయంపై తాజాగా ఆదివారం భేటీ అయిన స్థానిక నాయకులు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును విమర్శలు గుర్తించారు. పెద్దిరెడ్డి పై మదనపల్లి ఫైళ్ల కేసుతోపాటు అటవీ భూముల కేసు కూడా ఉందని కానీ అవి ఏవీ పైకి రాకుండా ఎందుకు తొక్కి పెడుతున్నారు అనేది వారు అడుగుతున్న ప్రశ్న. ఏది ఏమైనా ప్రస్తుతం పుంగనూరు నియోజకవర్గంలో టిడిపి నాయకులు కూటమి ప్రభుత్వంపై స్థానికంగా ఉన్న నాయకత్వంపై కూడా ఒకంత అసంతృప్తితోనే ఉన్నారనేది వాస్తవం.

## బవుమాకు బ్యాడ్‌లక్: టెస్ట్ ఛాంపియన్

# ఫైనల్ హీరోకి ఐసీసీ అవార్డు





**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా స్టార్ ఓపెనర్ ఐడెన్ మార్క్రమ్ జూన్ నెలకు గాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలుచుకున్నాడు. నామినీలుగా ఎంపికైన తన దేశానికే చెందిన టెంబా బావుమా, శ్రీలంక ఓపెనర్ పాతుమ్ నిస్సాంకలను ఓడించి ఈ అవార్డు సొంతం చేసుకున్నాడు. "ఈ అవార్డు అందుకోవడం ఒక గౌరవం. సౌతాఫ్రికా ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ విజయంలో కీలక పాత్ర పోషించినందుకు చాలా సంతోషంగా ఉంది. లార్డ్స్‌లో ఫైనల్ గెలవడం సౌతాఫ్రికాకు ఒక చారిత్రాత్మక క్షణం. ఇది మనమందరం ఎప్పటికీ గుర్తుండిపోయే విషయం" అని మార్క్రమ్ అవార్డు గెలుక్కుకున్నాక తెలిపాడు.

ప్రతిష్టాత్మకమైన ఐసీసీ టెస్ట్ ఛాంపియన్ షిప్ (2023-25)ను సౌతాఫ్రికా గెలుచుకోవడంలో మార్క్రమ్ కీలక పాత్ర పోషించాడు. సూపర్ సెంచరీతో (207 బంతుల్లో 136: 14 ఫోర్లు) సఫారీ జట్టుకు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు. మార్క్రమ్ ప్రదర్శనకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించడంతో తాజాగా జూన్ నెలకు గాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు లభించింది. మహిళా విభాగంలో వెస్టిండీస్ స్టార్ ప్లేయర్ హేలీ మాథ్యూస్ జూన్ నెలకు గాను మహిళా ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలుచుకుంది. ఆస్ట్రేలియా స్టార్ ఆల్ రౌండర్ ఆష్లీ గార్డనర్ తర్వాత నాలుగుసార్లు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలుచుకున్న రెండో ప్లేయర్ గా నిలిచింది. జూన్‌లో హేలీ మాథ్యూస్ అసాధారణంగా రాణించింది. సౌతాఫ్రికా మహిళలతో జరిగిన మూడు వన్డేల్లో 104 పరుగులు చేసిన ఆమె, సిరీస్‌లో నాలుగు వికెట్లు కూడా పడగొట్టింది. "ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును మళ్ళీ అందుకోవడం గౌరవంగా ఉంది. ఇటీవల నా ఫామ్‌తో నేను సంతోషంగా ఉన్నాను. నా ప్రదర్శన జట్టు విజయానికి తోడ్పడడం నాకు సంతృప్తిని ఇస్తుంది. వ్యక్తిగతంగా ఈ జట్టుతో నేను ఇంకా చాలా సాధించాలనుకుంటున్నాను". అని హేలీ మాథ్యూస్ అవార్డు గెలుచుకున్నాక తెలిపింది.

# ఇంగ్లాండ్ చీప్ ట్రిక్స్.. పరుగు తీస్తుంటే జడేజాను అడ్డుకున్న కార్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఇండియా, ఇంగ్లాండ్ ప్లేయర్ల మధ్య గొడవలు కొనసాగుతున్నాయి. ఐదో రోజు ఆటలో భాగంగా టీమిండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా, బ్రైడాన్ కార్స్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఐదో రోజు తొలి సెషన్ లో జడేజా సింగిల్ తీసే క్రమంలో జడేజా ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ కార్స్ ను ఢీ కొట్టాడు. వెనక్కి చూస్తూ జడేజా పరిగెత్తడంతో కార్స్ భుజంను తగిలాడు. అయితే ఈ సమయంలో కార్స్ కావాలనే పరుగులు తీస్తున్న జడేజాను వెనక్కి లాగినట్లు స్పష్టంగా తెలుస్తుంది. కార్స్ ఉద్దేశ్యపూర్వకంగా చేసిన ఈ పని జడేజాకు నచ్చలేదు. ఇంగ్లాండ్ బౌలర్ పై సీరియస్ అయ్యాడు. జడేజా మాటలకు కార్స్ మీదకి దూసుకొచ్చాడు. దీంతో ఇద్దరి మధ్య కాసేపు తీవ్ర వాగ్వాదం జరిగింది. గొడవ పెద్దది కావడంతో ఇంగ్లాండ్ కెప్టెన్ స్టోక్స్ వచ్చి వీరి వాగ్వాదాన్ని ఆపేందుకు ప్రయత్నించాడు. ఈ ఉద్రిక్తతను తగ్గించడానికి మైదానంలో ఉన్న అంపైర్లు కూడా జోక్యం చేసుకోవలసి వచ్చింది. నితీష్ కుమార్ తో జడేజా భాగస్వామ్యం నెలకొల్పుతున్న సమయంలో ఇంగ్లాండ్ ఆటగాడు భారత ఆటగాళ్ల ఏకాగ్రత చెడగొట్టడానికే ఈ పని చేశారని నెటిజన్స్ ఆరోపిస్తున్నారు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే 193 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో ఓటమి దిశగా పయనిస్తోంది.

ఐదో రోజు లంచ్ సమయానికి టీమిండియా 8 వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది. క్రీజ్ లో జడేజా (17) ఉన్నాడు. టీమిండియా గెలవాలంటే మరో 81 పరుగులు చేయాలి. మరోవైపు ఇంగ్లాండ్ విజయానికి రెండు వికెట్లు కావాలి. జడేజా అద్భుతంగా చేస్తే తప్ప ఈ మ్యాచ్ లో టీమిండియా ఓటమి ఖాయంగా మారింది.

# లార్డ్స్ టెస్టులో దూకుడు.. మహమ్మద్ సిరాజ్‌పై ఐసీసీ చర్యలు

**మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధిస్తూ ఐసీసీ నిర్ణయం**

**సిరాజ్ ఖాతాలో 1 డీ-మెరిట్ పాయింటును చేర్చిన ఐసీసీ**

**రెండేళ్లలో సిరాజ్‌కు రెండో డీ-మెరిట్ పాయింటు**



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధిస్తూ ఐసీసీ నిర్ణయం తీసుకుంది. లార్డ్స్ టెస్టులో ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ అవుటైన తర్వాత సిరాజ్ దూకుడుగా వ్యవహరించినందుకు ఐసీసీ ఈ చర్యలు తీసుకుంది. అలాగే అతడి ఖాతాలో ఒక డీ-మెరిట్ పాయింటును కూడా చేర్చింది.ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.5 ప్రకారం అభ్యంతరకరంగా ప్రవర్తించడం, భాషను వినియోగించడం, బ్యాటర్ ఔట్ అయి వెళుతున్నప్పుడు దురుసుగా వ్యవహరించడం నేరమని ఐసీసీ పేర్కొంది. బెన్ డకెట్ ఔటైన క్రమంలో సిరాజ్ దూకుడుగా వ్యవహరించినట్లు గుర్తించారు.దీంతో సిరాజ్‌కు జరిమానాతో పాటు డీమెరిట్ పాయింటును విధించింది. గత రెండేళ్ల కాలంలో సిరాజ్‌కు ఇది రెండో తప్పిదం కావడంతో అతని ఖాతాలో రెండు డీ-మెరిట్ పాయింట్లు చేరాయి. రెండేళ్ల కాలంలో ఆటగాడి ఖాతాలో 4 డీ-మెరిట్ పాయింట్లు ఉంటే అవి సస్పెన్షన్ పాయింట్లుగా మారతాయి. అప్పుడు మ్యాచ్ నిషేధం ఎదుర్కొనే ప్రమాదం ఉంటుంది.

# 'బాహుబలి- ది ఎపిక్' ఆ ఆలోచనే సూపర్బ్

టైటానిక్, అవతార్-1, ఇంటర్ స్టెల్లార్ లాంటి భారీ సినిమాలను రీరిలీజ్ చేస్తే ప్రపంచవ్యాప్తంగా ప్రజల నుంచి అద్భుత స్పందన వచ్చింది. వీటిని భారతదేశంలో కూడా రీరిలీజ్ చేయగా సంచలన వసూళ్లను సాధించాయి. ఇటీవల కొన్ని తెలుగు, హిందీ, తమిళ చిత్రాలను రీరిలీజ్ చేయగా, అద్భుత వసూళ్లతో ఆకట్టుకున్నాయి. రీరిలీజైన ప్రతి సినిమాని ప్రజలు చూడరు. కానీ కొన్ని అరుదైన అసాధారణ సినిమాలను మాత్రమే చూస్తారు.

అయితే అలాంటి కేటగిరీకి చెందే సినిమాలు బాహుబలి 1- బాహుబలి 2. అయితే ఈ సినిమాలను విడివిడిగా కాకుండా, కలిపి ఒకే సినిమాగా థియేటర్లలో వీక్షించే భాగ్యం కలిగితే? ఇలాంటి మాస్టర్ ప్లాన్ ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠను పెంచుతోంది. బాహుబలి 1 , బాహుబలి 2 చిత్రాలు



విడివిడిగా రిలీజైనప్పుడు చాలా మంది కలిపి వస్తే ఎంతో బావుండేదని భావించారు. ఒక కథను రెండుగా విడదీసి విడి విడిగా చూపించడం అనే ఫార్ములాను తెలివిగా సద్వినియోగం చేసుకున్న ఆర్కా మీడియా- రాజమౌళి బృందాలు, ఇప్పుడు బాహుబలి - ది ఎపిక్ పేరుతో రెండిటిని ఒకే సినిమాగా చూపించి కాసులు కొల్లగొట్టడానికి ప్లాన్ చేయడం ఆసక్తికరం. బాహుబలి చిత్రాన్ని మళ్లీ ఫ్రెష్ గా చూస్తున్నామా? అనిపించే వీలుంది.బాహుబలి ది ఎపిక్ చిత్రానికి ఆన్ లైన్ బుకింగ్స్ లో అద్భుత స్పందన వస్తోందని ట్రేడ్ చెబుతోంది. ఇది దేశంలోని రీరిలీజ్ రికార్డులన్నిటినీ తుడిచేయడం ఖాయమని కూడా చెబుతున్నారు. ఈ మోస్ట్ అవైటెడ్ చిత్రం అక్టోబర్ 31న గ్రాండ్ గా విడుదల కాబోతుంది. ఇప్పటి నుంచి ఆడియెన్ లో బోలెడంత క్యూరియాసిటీ నెలకొంది. ఆన్ లైన్ సర్వేల్లో %- బాహుబలి ది ఎపిక్ -%ని థియేటర్లలో చూస్తామన్న ఆడియెన్ అంతకంతకు పెరుగుతున్నారని సమాచారం.



శ్రీదేవి అందాన్ని ఒక ఫ్రేమ్‌లో బంధించారు



మలైకా అరోరా బోల్డ్, బ్యూటిఫుల్ మరియు మరపురానిది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com